# యేసు అనుచరులు

సంచిక: 2 ఫిబ్రవరి : 2025 సంపుటి: 26


1. సంపాదకీయం
2. యెరూషలేము సంఘం
   - సహో. యం.సి. న్యూటన్‌బాబు
3. ఎదురుపడెను
   - సహో. పూడి జోసఫ్ జయబాబు
4. విశ్వాసమే, స్వస్థతకు మూలం
   - శ్రీమతి మెంటే దయారాజగిరి
5. ఇక సిద్ధపడుదామా !
   - శ్రీమతి బి. విమలారెడ్డి
6. సహోదరుడు భక్తసింగ్ గారి జీవితము, ప్రార్థనలు, పొందిన జవాబులు
   - సహో. కె.పి. సుగణాకర్



## ఆత్మసాక్ష్యం

## యేసు మంత్రిత్వ శాఖలను అనుసరిస్తాడు

## మాకు మీరు కావాలి



## టు రీచ్ ది అన్ రీచ్డ్

## ఓపెన్ పొజిషన్లు

1 ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో పరిపాలన
2 AP & TELANGANA లో ప్రచార సువార్తికులు
3 తెలుగు DTP

దాని ప్రకారం జీతం చెల్లిస్తారు
సంప్రదింపు వివరాలు: 7660002400


**గమనిక:** చిన్న మార్పును గమనించవలసిందిగా కోరుతున్నాము మీరు ఇప్పటినుండి ప్రేయర్ రిక్వెస్ట్‌లు MO'S, DD Cheques ద్వారా ఈ చిరునామాకి సంప్రదించగలరు.


**యేసు అనుచరులు**
**New Address: H.No. 1-4-971, 972, 972/1,**
**Flat No. G-3, Partani Towers, Golkonda X Roads**
**Musheerabad, Hyderabad - 20.**

**98480 38767, 27671500, 98488 76666**

**98488 76666**


Name : **JESUS FOLLOWERS MINISTRIES**
Bank : **UNION BANK**
Branch : Bakaram, Hyderabad.
A/c No. : **003210011900762**
IFSC No : **UBINO800325**

# సంపాదకీయం...



క్రీస్తు యేసు పరిశుద్ధ నామాన్ని బట్టి మీ అందరికీ శుభాశీస్సులు ఎలా ఉన్నారు బాగున్నారా నూతన సంవత్సరంలో ఒక నెల అయిపోయింది రెండో నెలలో అడుగు పెట్టేసాను ఇంకా మన జీవితం అదే దుర్భరంగా అదే నిరాశతోని అదే నిస్పృహతోని మనం బ్రతికే పరిస్థితులు ఉన్న ప్రాముఖ్యంగా ఏ కుటుంబం అయినా నరకం ఎప్పుడు అనుభవిస్తారు అంటే ఆ కుటుంబంలో సమాధానము లేనప్పుడు ఈరోజు ఆ సమాధానం లేక మన జీవితాల్లో ఇబ్బంది పడి దేవుడు వైపు మనం చూస్తున్నాం మన జీవితాల్లో సమాధానము అనేది దొరకనప్పుడు ఎన్నో ప్రశ్నలు మన జీవితాల్లో ఉంటాయి ఆ ప్రశ్నలు దేవుడు ఉన్నారా దేవుడు చూస్తున్నారా దేవుడు నా జీవితంలో నా కష్టాన్ని తొలగిస్తారా అని ప్రశ్నలు మన జీవితాల్లో ఉంటాయి ప్రాముఖ్యంగా యవన బిడ్డల జీవితాలు చూసినప్పుడు తల్లిదండ్రులు ఎంత మధన పడుతున్నారు తల్లిదండ్రుల హృదయాలలో ఎంత ఆవేదన ఉందో అనేది మేము విన్నప్పుడు ఎంతో బాధ కలుగుతుంది ఏమైనా బిడ్డలు ప్రాముఖ్యంగా గమనించాలి మన జీవితం కుటుంబానికి ఆశీర్వాదకరంగా ఉందా దేవుని ఆత్మ చేత మనం నడిపింపబడుతున్నామా మనము తీసుకునే నిర్ణయాలు వివాహంలోనైనా ఇతర విషయాలు ఏదైనా దేవుడికి మహిమార్థంగా ఉన్నాయా అనేది ఒక్కసారి ఆలోచించాలి మీరు బాగుండాలి మీ జీవితాలు బాగుండాలి. మీరు తీసుకునే నిర్ణయాలు దేవుడు నడిపింపులో ఉండాలి అని చెప్పి మీ కుటుంబమైన యేసు అనుచరుల పరిచర్య మీ కొరకు ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాం ప్రతిరోజు నాలుగు పూటలు ప్రతి శనివారం రోజంతా ఉదయకాలం పది గంటల నుంచి సాయంకాలము ఐదున్నర గంటల వరకు మీ కొరకు ప్రత్యేకంగా ప్రార్థిస్తాం ఇతరుల కొరకు ప్రార్థించే గొప్ప అవకాశాన్ని దేవుడు దయ చేసినందుకు దేవుడికి ఎంతో వందనాలు కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాను ఎందుకనగా మనము ఒకరికొరకు ఒకరు ప్రార్థిస్తే మన జీవితాల్లో దేవుని యొక్క బలమైన హస్తాన్ని మనము చూడగలుగుతాం మీ అందరికీ ఎంతో వందనాలు కృతజ్ఞతలు ఎందుకు మీరు మా కొరకు బలంగా ప్రార్థిస్తున్నారు అదేవిధంగా ఈ బారబైతమైన పరిచర్యని మీరు ఎంతగానో మీకున్న దాంట్లో ఉంచి ప్రోత్సహిస్తున్నందుకు మీకు ఎంతో వందనాలు కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాం.

మనం ధ్యానించబోయే అంశం ఏంటిది అనగా త్రిత్వం త్రిత్వము అనగా ఈ త్రిత్వాన్ని గురించి మనము లోతుగా వివరించుకునే ముందుగా ఒక మాట మీకు తెలియజేయాలని నేను ప్రేరేపింపబడ్డాను దేవుని యొక్క స్వభావం గురించి వివరించాలన్న అది మనం అర్థం చేసుకోవాలి అన్న పరిమితమైన మనస్తత్వం కలిగిన మనము పాపపు జన్మ తీసుకున్న మనము అపరితమైన దేవుడు మరియు పరిపూర్ణమైన దేవుడు పవిత్రుడైన దేవుడ్ని అర్థం చేసుకోవడం చాలా కష్టమైనది కాబట్టి దేవుడు మనకిచ్చిన ఆత్మీయ జ్ఞానాన్ని బట్టి త్రిత్వం గురించి లోతుగా మనము అర్థం చేసుకుంటానికి ప్రయత్నిద్దాం త్రిత్వం గురించి అనేకమంది వివరించడానికి ప్రయత్నించారు వారు చేసిన వివరణ అప్పుడు గానీ ఇప్పుడు గానీ చాలామందికి అయోమయంగా ఉంటుంది ఈరోజు మనము కూడా మీకు అర్థమయ్యేటట్టు త్రిత్వం గురించి వివరించుకుంటానికి ప్రయత్నిస్తాం త్రిత్వము అనే మాట మొట్టమొదటిగా తీయం ఫెలోస్ అనే వ్యక్తి ఆంటీ యొక్క సంఘం విషపు 180 Ad త్రిత్వాన్ని త్రీయాస్ అని సంబోధించాడు తరువాత తేరీటోలియన్ త్రిత్వాన్ని ట్రీనిటాస్ అని సంబోధించి దేవుడు ఒక్కడే కానీ మూడు వ్యక్తులుగా మన జీవితాల్లో ఉన్నారు అని వివరించాడు తరువాత సినీటేరియన్ అనే మాట ఒక విశ్వాసానికి సాదృశ్యంగా nicene 325 Ad and కాన్స్టంట్ నోబుల్ 381 AD లో నిశ్చయంగా పాటించడం ప్రారంభించారు.

త్రిత్వము అనగా ముగ్గురు వ్యక్తులు ఒకే సారము కలిగిన వారు తండ్రి అయిన దేవుడు కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మ దేవుడు అని అర్థము చాలామంది త్రిత్వం గురించి వివరించేటప్పుడు నీళ్లను ఒక ఉదాహరణగా ఇచ్చేవారు నీళ్లు తండ్రి అని నీళ్ళని ఐస్ గా మార్చినప్పుడు కుమారుడని నీళ్ళని వేడి చేసినప్పుడు ఆవిరని పరిశుద్ధాత్మ దేవుడని వివరించారు ఈ మూడు నీళ్లకు సంబంధించిందే కానీ మూడు వేరువేరుగా వాడబడతాయి వేరు వేరు పనులు చేస్తాయి అని ఒక ఉదాహరణగా ఇచ్చేవారు ఇంకొక ఉదాహరణ వేరు మండేమో తరువాత కొమ్మ మూడు విభాగాలైన ఇవన్నీ ఒకే చెట్టుకి సంబంధించింది అని త్రిత్వాన్ని వివరించేవారు నీళ్లు ఒకటే కాని దాని మూడు విభాగాలుగా వాడుకోవచ్చు చెట్టు ఒకటే వేర్లు చేయాల్సిన పని వేరు మొండెము చేయాల్సిన పని ముండెము కొమ్మ చేయాల్సిన పని కొమ్మ చేస్తాయి కానీ ఇవన్నీ ఒకే దానికి సంబంధించినవి అని అర్థం పరిశుద్ధ గ్రంథంలో నుంచి వివరించాలి అని అంటే సంఖ్యాకాండము 13:23 గెలగల ద్రాక్ష చెట్టు యొక్క కొమ్మను కోసి దండంతో ఇద్దరు మోసారు అని రాయబడింది అనగా ద్రాక్ష గుత్తి ఒకటే కానీ దాంట్లో ఉన్న ద్రాక్షాలు అనేకమైనవి దేవుడు ఒక్కడే కానీ దానిలో ఉన్న ముగ్గురు వ్యక్తులు వారికి ఒక ప్రత్యేకమైన ఉద్దేశము కానీ విభిన్నమైన వ్యక్తిత్వము కలిగిన వారు అనగా తండ్రి అయిన దేవుడు ఏదైనా పని ప్రారంభిస్తే కుమారుడైన

యేసుప్రభు దాన్ని సాధిస్తే పరిశుద్ధాత్మ దేవుడు అది ఫలించేటట్టు చేస్తారు కానీ ముగ్గురు ఒకటే ఏ విధంగా అయితే ద్రాక్ష గుత్తి ఒకటే కానీ దాని కింద ఉన్న ద్రాక్షాలు విభిన్నమైన పనులకి వాడబడేటట్టు గొప్ప దైవజనుడైన జాన్ వెస్లీ గారు 17వ శతాబ్దానికి చెందిన వ్యక్తి అన్న ఒక మాట ఈ సంఘంలో మూడు క్యాండిల్ ఉన్నాయి కానీ ఒకే వెలుగు ఉంది అని అన్నారు అనగా మూడు ఉన్నాయి కానీ ఒకే వెలుగుని ఇస్తున్నాయి కాబట్టి త్రిత్వంలో ఉన్న ఒక గొప్పతనం ఏంటిది అనగా తండ్రి అయిన దేవుడు కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మ దేవుడు సహ సమానము మరియు సహా శాశ్వతమైన వారు తత్వము అనగా ముగ్గురు ఏకత్వం కలిగినవారు.

త్రిత్వం అనగా ట్రైను గాడ్ అని అంటారు ముగ్గురు వ్యక్తులుగా పవిత్ర కమ్యూనియన్ కలిగిన వారు కలిసి ఐక్యతతోనే పనిచేస్తూ రక్షణను మన జీవితాల్లో అనుగ్రహించేవారు కృత్రిమ యొక్క సిద్ధాంతము ఒకే దేవుని మన జీవితాల్లో రక్షణ ద్వారా బయలు పరుస్తారు
ఎలా అనగా ఎప్పుడైతే మనము క్రీస్తు ద్వారా రక్షణ పొంది పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా మనము తండ్రిని దేవుడు మనకి బయలుపరచబడతారు

త్రిత్వం అనగా ముగ్గురు దేవుళ్ళు కాదు

త్రిత్వము అనగా ఒకే దేవుడు ముగ్గురు వ్యక్తులు మరియు వ్యక్తిత్వము కలిగిన వారు ఒకే సారం కలిగిన వారు అని అర్థము

చాలామంది త్రిత్వాన్ని వివరించేటప్పుడు ఏరియాస్ అనే కాలంలో వారు వివరించింది మొదటి స్థానం తండ్రి అయిన దేవుడని రెండవ స్థానము కుమారుడిని ఏసుప్రభు వారిని ఆయన దాసుడని తరువాత పరిశుద్ధాత్మ దేవుడు మూడో స్థానమని వివరించారు అది తప్పు తరువాత రెండో శతాబ్దానికి చెందినప్పుడు సెబేలియా స్ అనగా మోదలిజం అనేవారు బోధించేది తండ్రి అయిన దేవుడు ఒక్కడే అని తర్వాత ఆయనే మిగతా రూపాలు తీసుకున్నారని బోధిస్తారు ఇది కూడా తప్పే

ఇంగ్లీషులో **TRINITY- GOD HEAD ( FATHER, SON AND HOLY SPIRIT)**

త్రిత్వం గురించి బైబిల్ లో రాయబడలేదు కదా అని అనవచ్చు మనం గాని వాక్యాన్ని గమనిస్తే ఆదికాండం మొదటి అధ్యాయం 26వ వచనం ఆదికాండం మూడో అధ్యాయం 22వ వచనం ఆదికాండం 11వ అధ్యాయం ఏడవ వచనం అదేవిధంగా విషయ గ్రంథం ఆరవ అధ్యాయం మూడవ వచనం పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని మూడు మార్లు అన్న మాట దేవుడు యొక్క పరిశుద్ధతని త్రిత్వాన్ని తెలియజేస్తాయి అనేది మనం గ్రహించాలి

బైబిల్లో దేవుని యొక్క పరిపాలన రూల్ ఆఫ్ కార్డ్ అనే మాటని గమనిస్తే కియోక్రసీ **theocracy** అని అంటారు ఈ మాట బైబిల్ లో లేదు అదే విధంగా త్రిత్వం అనే మాట బైబిల్ లో లేనప్పటికీ పాత నిబంధన నుంచి కొత్త నిబంధన వరకు గమనిస్తే త్రియేక దేవుడు అనే సందర్భాలు అనేకమైనవి మనము చూడగలుగుతాం ఏ విధంగా అనగా ద్వితీయోపదేశ కాండం ఆరవ అధ్యాయం నాలుగో వచనం యష్యా గ్రంథం 43వ అధ్యాయం 10వ వచనం యష్య గ్రంథం 45వ అధ్యాయం 21వ వచనం కొరెంటీయులకు రాసిన మొదటి పత్రిక ఎనిమిదవ అధ్యాయం నాలుగో వచనం కొలసిల్కు రాసిన పత్రిక మొదటి అధ్యాయం 16 వ వచనం, నూతన నిబంధనలు గమనిస్తే త్రిత్వము అనేది యేసుప్రభువారు బాప్తిజము దగ్గర ఎంత స్పష్టంగా తేటతలమవుతుంద త్రిత్వము అనగా ముగ్గురు వ్యక్తులు తండ్రి అయిన దేవుడు కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మ దేవుడు  విభిన్నమైన వ్యక్తిత్వము కలిగిన వారు కానీ ఒకే సారము కలిగిన వారు అందుకే ఒకే దేవుడు త్రియేక దేవుడు అని సంబోధిస్తారు

**One God existing in three distinct persons**
**God eternally exists as three persons (Father, Son and holy Spirit )**

**Water, Water turned to ice, water turned to steam - but all are of one essence**

ఇంకా మనకి సులభంగా అర్థం కావాలి అంటే ఒక మనిషి తండ్రి పాత్ర కుమారుడి పాత్ర భర్త పాత్ర పోషిస్తారు మూడు పాత్రలు కానీ ఒకే వ్యక్తి ఆ విధంగానే త్రిత్వము కూడా అని మనం అర్థం చేసుకోవాలి. ఒకే దేవుడు మూడు విభిన్నమైన వ్యక్తులు కానీ ఒకే సారము కలిగిన వారు అని అర్థం

ప్రభు అనే మాట హీబ్రూ భాషలో **Yahweh** ఇది బహువచనంతో కూడింది మరియు ఒకటి అనే సంఖ్య హీబ్రూ భాషలో విహార అని అంటారు అనగా  బహువత్వంలో ఏకత్వం అని అర్థం ఆదికాండం రెండో అధ్యాయం 24వ వచనం భార్యాభర్తలు ఇద్దరు వ్యక్తులైనప్పటికీ విభిన్నమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ వారు ఒక్కటే ఈ వచనం మనకి బహువత్వంలో ఏకత్వము తెలియజేస్తుంది. ఇంకొక మాట ఎలోహిము అనేది బహువత్వం ఐదున అనేది కూడా బహువత్వాన్ని సూచిస్తాయి,

**గమనిక**: పేజి నెం. 08 పట్టికలో తెలుపబడిన యేసు అనుచరుల సేవకులు మీ ఇంటిని దర్శించి మీ కొరకు, మీ కుటుంబాల కొరకు ప్రార్థిస్తారు. మీ సహాయ సహకారాలు అందించి, అదరించగలరు. మీరు యేసు అనుచరుల పరిచర్యకు చేయుచున్న సహాయమును బట్టి కృతజ్ఞతలు. మిమ్ములను మీ కుటుంబాలను దేవుడు అత్యధికముగా దీవించును గాక.

**విజ్ఞప్తి:** "యేసు అనుచరులకు సహాయపడుచున్న ప్రతివారికి యేసుక్రీస్తు ప్రభువారి పరిశుద్ధ నామములో మా హృదయపూర్వక వందనాలు, మీలో ఎవరిదగ్గరైన **నా కృప నీకు చాలును** (Box) ఉండి మీ గృహమును ఎవరు దర్శించని యెడల మీ కొరకు ప్రార్థించుటకు రానియెడల ఈ క్రింద పేర్కొన్న నెంబర్ కి ఫోన్ చేయండి. లేక 9848038767, 9848876666, 040-27671500, ఫోన్ చేసి పరిచర్యకు సహాయపడండి, సహకరించండి. ఎవరికైన **నా కృప నీకు చాలును** అను (Box) ద్వారా సహాయం చేయాలనుకున్నవారు మమ్మల్ని సంప్రదించగలరు. మిమ్మల్ని మీ కుటుంబాలను దేవుడు సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించునుగాక.

## ఫిబ్రవరి నెలలో మీ ఇంటిని దర్శించే "యేసు అనుచరులు"

| సం. పేరు | దర్శించే స్థలాల | పాత సెల్ నెం. | కొత్త సెల్ నెం. |
|---|---|---|---|
| 1. బి.జేమ్స్ | కాకినాడ, పరిసర ప్రాంతాలు | 7660002401 | 9848173018 |
| 2. ఎ.జోసెఫ్‌కుమార్ | కాతేరు, రాజమండ్రి, కొవ్వూరు, దవళేశ్వరం, నిడదవోలు, గూటాల, చాగల్లు, దొమ్మేరు, తొర్రెడు | 7660002402 | 9948142336 |
| 3. కె. హరిబాబు | ఏలూరు, కొల్లెరు, తాడేపల్లిగూడెం చింతల పూడి | 7660002403 | 9949100718 |
| 4. జె.పాల్ | గుంటూరు, మంగళగిరి, బాపట్ల కె.బి.పాలెం, పెదనందిపాడు | 7660002405 | 9704472887 |
| 5. ఎస్. రాజు | గుంటూరు, నర్సరావుపేట, మాచర్ల సత్తెనపల్లి, దాచేపల్లి | 7660002406 | 9948548729 |
| 6 ఎఫ్రా | కనిగిరి ఒంగోలు, చిరాల, తెనాలి, పరుచూరు, చెన్నై | 7660002407 | 9396346490 |
| 7. కె. బాబు | నెల్లూరు, కడప జిల్లాలు, బెంగళూరు, | 7660002408 | 9393210606 |
| 8. ఎ.వి. రమణారెడ్డి | కర్నూలు, నంద్యాల పరిసర ప్రాంతాలు | 7660002409 | 9346438027 |
| 9. సంపత్ కుమార్ | కర్నూలు, పంచలింగాల, బి.సంగవరం, నందికొట్కూరు, మహబూబ్ నగర్ | 7660002410 | 9949151335 |
| 10. కె. శామ్యూల్ | అనంతపూర్ జిల్లా, బళ్ళారి, ధర్మవరం | 7660002411 | 9640422365 |
| 11. ఎం. ఉదయ్‌కుమార్ | తిరుపతి, చిత్తూరు పరిసర ప్రాంతాలు | 7660002412 | 9177157971 |
| 12. బి. సుధాకర్ | విజయవాడ, కృష్ణాజిల్లా, పరిసరప్రాంతాలు | 7660002413 | 9491881639 |
| 13. పి.జె.డి. కుమార్ | వరంగల్, హన్మకొండ, కాజిపేట్, ఆదిలాబాద్, పెద్దపల్లి | 7660002414 | 9441821807 |
| 14. పి. జో | జంట నగరాలు | 7660002415 | |
| 15. ఎం. అబ్రహాము | జంట నగరాలు | 7660002416 | |
| 16. ఎన్.ఎస్.చక్రవర్తి | విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలు | 7660002417 | 8106208989 |
| 17. విమలావసంతరావు | హుబ్లీ | | 9945662172 |
| 18. ఆర్. సన్యాసిరావు | శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు | 7093083846 | 8985050835 |

# యెరూషలేము సంఘం

## (ఆది సంఘం)



సహో.యం.సి. న్యూటన్ బాబ్
నర్సాపురం, 96188 71875

ఆధునిక మధ్య ప్రాశ్చత్య దేశమైన ఇశ్రాయేలు ప్రధాన పట్టణాలలో యెరూషలేము ఒకటి. ఇది క్రొత్త నిబంధన కాలములో ఇశ్రాయేలు దక్షిణ ప్రాంతములో ఉన్న యూదయకు ముఖ్య పట్టణము. యూదా మత జీవితానికి యెరూషలేము ప్రధాన కేంద్రము. యూదుల దేవాలయము యెరూషలేములోనే ఉన్నది.

యేసు ప్రభువు యెరూషలేము సమీపములోనే సిలువవేయడ్డారు. ప్రభువైన యేసుక్రీస్తు వారు పరలోకానికి ఆరోహణమైన తరువాత సంఘము మొట్టమొదట యెరూషలేములోనే ఏర్పడినది. యేసు ప్రభువు వారి శిష్యులైన గలిలయ బృందము, మరియు యెరూషలేంలో ఉన్న అపోస్తలుల బోధలకు స్పందించి రక్షించబడిన వారితో కలిసి ఈ సంఘము ఏర్పడినది. పేతురు యాకోబులు ఈ ఆదిమ సంఘానికి స్తంభాలుగా ఉన్నారు (గలతీ 2:8) అపొస్తలులు ఆరాధనకు యెరూషలేములో ఉన్న దేవాలయానికే వెళ్ళేవారు. అపొస్తలుల కార్యములు గ్రంథము ధ్యానము చేస్తుంటే 1-8 అధ్యాయాలలో ఈ క్రింది విషయాలు కన్పిస్తుంటాయి The church established at Jerusalem. The church is born. The church is tested. The church is purified. The church is strengthened. పరలోకపు తాజా గాలులు ఈ సంఘము మీద మృదువుగా వీచాయి. మన ధ్యానము కొరకు యెరూషలేము సంఘాన్ని క్రింద పేర్కొనబడిన విధముగా ధ్యానిద్దాము ..

1. సంపన్న సంఘము A RICH CHURCH
2. ప్రార్థించే సంఘము A PRAYING CHURCH
3. సాక్ష్యమిచ్చే సంఘము A WITNESSING CHURCH
4. పరిచారకులను ఏర్పరచిన సంఘము AN APPOINTING (DEACONS) CHURCH
5. హింసించబడిన సంఘము A PERSECUTED CHURCH
6. పవిత్రపరచబడిన సంఘము A PURIFIED CHURCH
7. జీవించుచున్న సంఘము A LIVING CHURCH

**1. సంపన్న సంఘము** (A RICH CHURCH): (అపొ.కా. 2:44-45), "విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి, ఇదియుగాక తమ చరాస్తులను అమ్మి అందరికిని వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి." ఆ ప్రారంభ విశ్వాసులంతా తమ అవసరాల కోసము ఆలోచించలేదు, "ఇది నా సొంతము" అని వారిలో ఎవరూ అనుకోలేదు. వారు ఒకటిగా కలిసి తమకు కలిగినదంతా ఉమ్మడిగా ఉంచుకొన్నారు. తమ ఆస్థిపాస్తులు అమ్మి ప్రతి ఒక్కరికి అక్కర కొలది పంచి ఇచ్చారు. ఇది స్వేచ్ఛాపూర్వకమైన ప్రేమ, ఇలా చేయాలని వారిని ఎవరూ బలవంతము చెయ్యలేదు కూడ, ఎప్పుడూ ఇతరుల అవసరాల కోసము ఆలోచించారే తప్ప తమ స్వార్థము మచ్చుకైనా కన్పించదు. భూములు, ఇండ్లు అమ్మి, తెచ్చి అపొస్తలుల పాదాల దగ్గర పెట్టారు. అక్కర కొద్దీ పంచిపెట్టారు. గనుక ఎవరికి కొరత

లేకపోయినది. ఆ విధముగా యెరూషలేము సంఘము బహు ధనవంతమైన సంఘముగా కనిపిస్తునది. ప్రియులారా! క్రీస్తు సేవ గురించి వారందరి ఉద్దేశాలు ఆలోచనలు ఒకటే, తమను తాము ప్రేమించుకున్నట్లే సాటి విశ్వాసులను ప్రేమించాలని మనకు మాదిరిగా ఉండడానికి ఈ సంగతులు రాయబడ్డాయి. యెరూషలేములో ఉండిన ఆ తొలి సంఘములాగ మన సంఘాలు ఉండాలి. అంటే ఆస్తులన్నీ అమ్మి సంఘాలకు ఇచ్చేయమనికాదు. నాటి పరిస్థితులు వేరు, నేటి పరిస్థితులు వేరు. నాడు స్వార్ధరహిత జీవితాలు, ఈనాడు స్వార్ధపూరిత జీవితాలు. అందుచేత ఆస్తులన్ని అమ్మి సంఘాలకు ఇవ్వమని కాదు గాని దేవుని సేవను పట్టించుకోవాలి. సేవకు అవసరమైన ఆర్థిక అవసరాలలో కొంతైనా సంఘానికి ఇవ్వాలి. ఏ సంఘమైతే (విశ్వాసి) దేవుని పనికి ద్రవ్యము ఇస్తారో వారు ధనవంతులే. ఆత్మల సంపాదన అనేది అత్యంత ప్రాముఖ్యమైన అంశంగా పరిగణించాలి. అందుకు తగ్గట్టుగా చేయూతనివ్వాలి. అనేకమంది సంఘ విశ్వాసులు ఈ గొప్ప పనిలో విఫలమైపోతున్నారు. అస్తులు కలిగి యుండటము పాపము కాదు. కలిగి ఉన్న వాటిని ప్రభువు కంటే ఎక్కువ ప్రేమించడము పాపము.

**లవొదికయ సంఘము:-** నేను ధన వృద్ధి చేసుకున్నాను. చాలా ఆస్తిపాస్తులు సంఘానికి సమకూర్చుకున్నాను, నాకు కొదువ ఏమీ లేదు అనుకుంటుంది. వీరి గురించి క్రీస్తు ఏమంటున్నాడు? నీవు దిక్కుమాలిన వాడవు దురవస్థలో మునిగినవాడవు. దరిద్రుడవు, గ్రుడ్డివాడమ దిగంబరముగా ఉన్నావు గాని ఇదంతా నీకు తెలియడము లేదన్నాడు. వారి స్థితి వారికి తృప్తిని గర్వాన్ని కలిగించింది. ప్రభువుకైతే అది అసహ్యము పుట్టించింది. మన సంఘాల నిజస్థితిని గూర్చి తెలుసుకోకపోవడం ఎంత అపాయకరము. వీరిలాగే చాలా మంది ఆత్మీయముగా ధనవంతులమని అనుకుంటూ, తమ్మును తాము మోసము చేసుకుంటున్నారు. ఇరుకు మార్గములో ఉన్నాము అనుకుంటూ విశాలమైన నరకమార్గములో మగ్గుతున్నట్టుగా ఉంది. ఏ సంఘము లో డబ్బు ఎక్కువగా నిలువ ఉంటుందో అక్కడ అంత త్వరగా విభజనలు, ఫిర్యాదులు చోటుచేసుకుంటాయి. సంఘము డబ్బు ఏ విధంగా ఖర్చుచేయాలో తగిన వివేకము ఆత్మీయ జ్ఞానము లేకపోతే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్టే. యెరూషలేము సంఘములో కూడా మొట్టమొదటి వివాదము డబ్బుకు సంబంధించినదే. శిష్యుల సంఖ్య వేగముగా పెరుగుతున్నప్పటికి వారి మధ్య విభజనను అసంతృప్తిని, అసూయను తీసికొని రావడానికి సాతాను ప్రయత్నించినట్టుగా కనిపిస్తున్నది. ఈ విషయములో నేటి సంఘాలు అప్రమత్తంగా ఉండాలి.

**2. ప్రార్థించే సంఘము** (A PRAYING CHURCH) : (అపో.కా. 3:1) "పగలు మూడు గంటలకు ప్రార్థన కాలమున" (అపో.కా. 1:14), వీరందరును వీరితోకూడ కొందరు స్త్రీలును యేసు తల్లియైన మరియు ఆయన సహోదరులును ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి" (అపో.కా. 4:23-31).... వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్నచోటు కంపించెను. ఆదిమ సంఘము యొక్క రహస్య ప్రార్థన. The secret of the early church is prayer. యాజకులు మధ్యాహ్నాము మూడు గంటలకే సాయంకాల అర్పణలు, ప్రార్థనలు చేయడము మొదలు పెట్టేవారు. శిష్యులు ప్రార్థనలో విడువకుండా కూడుకున్నారు. మన వ్యక్తిగత సంఘ మనపులు అనుగ్రహింపబడాలి అని కోరుకుంటే మనము ఐక్యంగా కలుసుకొనిప్రార్థన అంశాల గురించి ఒకరితో ఒకరు ఏకీభవించాలి.

ప్రార్థించే సంఘము ప్రార్థనా ప్రాధాన్యతను గుర్తిస్తుంది. గనుక ప్రార్థించాలనే తపన దానికదే పుడుతుంది. ప్రార్థించే సంఘములో విశ్వాసము దేవునివైపు చూస్తుంది.

ప్రార్థించే సంఘము ప్రభువుయొక్క గొప్ప ఆజ్ఞకు (+తీమఖ్ జశీఎఎఱంంఱశీఅ) విధేయత చూపుతుంది.

ప్రార్థించే సంఘములో విశ్వాసము అద్భుతాలను ఆకాంక్షిస్తుంది. ప్రార్థించే సంఘంలో పరిశుద్ధాత్ముడు తన ఉనికిని శక్తిని బయలుపరుస్తాడు. ప్రార్థించే సంఘంలో దేవుని ప్రజల జీవితాల్లో గొప్ప కృప చూడొచ్చు. ప్రార్థనా ప్రాధాన్యతను ఏ సంఘమైతే. గుర్తిస్తునదో అక్కడ అలౌకిక సంఘటనలు జరుగుతాయి. అంటే చట్టాలు ప్రభుత్వాలు పరిపాలకులు మారిపోతాయి. ఇవన్ని యెరూషలేము సంఘంలో జరిగాయి. అపొస్తలుల కార్యముల గ్రంథంలో నిజమైన శక్తి పని చేసినది. సంఘము అపాయములో ఉన్నప్పటికి శక్తివంతముగా పని చేసినది. సంఘము పెరుగుతున్నకొద్ది, ఆయన వెళ్ళకముందు ఏమి చెప్పాడో శిష్యులు క్రమముగా అర్ధము చేసుకున్నారు. “నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము, నేను వెళ్ళని యెడల ఆదరణ కర్త మీ యొద్దకు రాడు. నేను వెళ్ళిన యెడల ఆయనను మీ యెద్దకు పంపుదును” (యోహాను 16:7), పరిశుద్ధాత్మ పర్యవేక్షణ, శక్తివంతమైన పనివల్ల అది యౌవన సంఘముగా మారింది. పరిశుద్ధాత్ముడు సంఘాన్ని విశ్వాసపు శక్తి అనే ఇంధనముతో నింపాడు.

**యెరూషలేము సంఘం**

1. దేవుని వాక్యాన్ని ధైర్యంగా బోధించడము కొరకు ప్రార్థించిన సంఘం (అపొ.కా. 4:24-30)
2. స్తెఫెను (యెరూషలేములో) తనను చంపుచున్న హంతకుల కొరకు ప్రార్థించిన (57:24-30).
3. పేతురును చెరసాల నుండి విడిపించమని ప్రార్థించిన సంఘము (అపొ.కా. 12:5-17).
4. అంతియొకయ సంఘ సేవకులను ప్రత్యేకించడానికి, (అపొ.కా. 13:1-3).
5. సేవకు పంపించడానికి ఉపవాసము ప్రార్థించినది. పరిశుద్ధాత్మతో కలిసి పనిచేసిన సంఘము అంతియొకయ. ఈ విధముగా ఆది సంఘ క్రైస్తవులు దేవునికి ప్రార్థించారు.

ప్రస్తుతము లేఖనాలు పూర్తి అయ్యాయి గనుక మనము అపోస్తలిక అద్భుతాలు జరగాలని కనిపెట్టకూడదు. జరిగినా జరగకపోయినా ప్రార్థించాలి. అద్భుతాలు ఆధ్యాత్మిక పరిధిలో జరుగుతాయి. ఆత్మలు రక్షణ పొందుతాయి. నిరాశా నిస్పృహలో కొట్టు మిట్టులాడేవారు మార్పు చెందుతారు. భౌతిక పరిధిలో కూడా దేవుడు తన బిడ్డల శారీరక రుగ్మతలను బాగుచేయడము ఆయనకు ఇష్టమే. భౌతిక విషయాలను సాకుగా పెట్టుకొని ప్రార్ధన చేయకూడదు. ఆత్మల రక్షణకై తహతహలాడాలి. యెరూషలేము సంఘము సామూహికంగా సంఘటితముగా కలిసి ప్రార్థించారు.

ఆధునిక సంఘాల సమస్య ప్రార్ధన లేమి. నేటి సంఘాలకు అన్ని రకాల పరిచర్యలు ఉన్నాయి. కానీ ప్రార్ధనా పరిచర్య నిర్వీర్యము, సంఘ ప్రార్ధనా జీవితములో అనేకులు ఓటమి పాలవుతున్నారు. తన ప్రజల ప్రార్ధనకు జవాబుగా తన సంకల్పము నెరవేర్చడము కోసము ఆయన మన ప్రార్ధనకై ఎదురు చూస్తున్నాడు. ఈ రోజున మన సంఘాలకు ప్రాముఖ్యమైన అక్కర ఏమిటి? 1) మనుషులా? ధనమా? యంత్రాంగమా? నవీన పద్ధతులా? ఇవేమీ కాదు. ప్రార్ధన ఒక్కటే. ప్రార్ధన లేని సంఘము శక్తిలేని సంఘము. ప్రార్ధన అవసరతను మీ సంఘము గుర్తించిందా? 2) కలిసి ప్రార్థించాలనే ఆకాంక్ష విశ్వాసులకు ఉందా? 3) మీ సంఘము ప్రార్థించే సంఘంగా ఉండటానికి నీ వంతు పాత్ర నీవు నిర్వరిస్తావా?

**3. సాక్ష్యమిచ్చే సంఘము** (A WITNESSING CHURCH): ( 8:1-4,31) “అంతట వారు సాక్ష్యమిచ్చుచు ప్రభువు వాక్యము బోధించి యెరూషలేమునకు తిరిగి వెళ్ళుచు సమరయులు అనేక గ్రామములలో సువార్త ప్రకటించుచు వచ్చిరి” (అపొ.కా. 8:25). వారి సాక్ష్యములో గొప్పశక్తి వెల్లివిరిసినది. అసలు విశ్వాసులు కూడుకోవడము దేనికంటె ప్రభువైన యేసుక్రీస్తు నామములో సాక్షులుగా ఉండడానికే. భూమిమీద మనకున్న గొప్ప అవకాశము దేవుని ఇల్లుగా ఉండడానికే. ఆ ఇంటిని (సంఘమును) గూర్చి

సాక్షులుగా ఉండాలి. అది సత్యమునకు స్తంభమును ఆధారమునై ఉంది. సంఘము తన సాక్ష్యము ద్వారా దేవునిని సంతోషపెట్టడానికే తప్ప, మన వ్యవహారాల కొరకు కాదు. అపోస్తలులు బహుబలముగా సాక్ష్యమిచ్చారు. దైవకృప అందరియందు అధికముగా ఉన్నది. పేతురు ఇచ్చిన సందేశము ద్వారా యెరూషలేములో అంతకుముందు క్రీస్తును తిరస్కరించిన 3000 మంది నమ్మి బాప్తిస్మం పొందారు. ప్రభువైన క్రీస్తు మరణాన్నుంచి తిరిగి లేచాడనే ఋజువులు అంత సంపూర్ణముగా తేటగా ఉన్నాయన్న మాట. వారు చెప్పిన సాక్ష్యము అంత శక్తివంతముగా ఉన్నది. సంఘము చారిత్రాత్మకమైన సంఘటనలతో నిండి ఉంది. వారు కట్టుకథలతో సాక్ష్యమియ్య లేదు. అపోస్తలులు నిజాయితీపరులు, పేతురు యోహానులు సాక్ష్యమిస్తుంటే సద్దూకయ్యులకు తమ బోధను సమర్థించుకోవడము సన్హెద్రిన్ సభ ఎదుట కష్టము అయిపోయినది.

మారుమనస్సు పొందడం కంటే కూడా సాక్ష్యమివ్వడానికి గొప్పశక్తి కావాలి. ఇతరులకు చెప్పేవాడే సాక్షి, అపొ.కా. 1:8లో 1) యెరూషలేములో సాక్ష్యము, 2) యూదయ సమరయులలో సాక్ష్యము, 3) లోకములోని ఇతర ప్రాంతాలలో సాక్ష్యము ఇవ్వాలి. “మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరుచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి (మత్తయి 5:16) మీ వెలుగు ప్రకాశించుచున్నదా? రక్షించబడినవారు ఎన్నటికి మౌనముగా ఉండకూడదు. మనము దేవుని ప్రతినిధులం. దేవుని తరపున మాట్లాడేవాళ్లము. మనము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపరచబడాలి. ఒక రాజుకు ఒక దేశానికి రాయబారిగా ఉండడము గొప్ప ఆధిక్యత, బాధ్యత. అయితే రాజులకు రాజు ప్రభువులకు ప్రభువైన యేసుక్రీస్తుకు రాయబారిగా ఉండడానికి మరేది సాటిరాదు. ప్రతి క్రైస్తవుడు ధనవంతుడైనా, పేదవాడైనా, విద్యావంతుడైనా, విద్యావిహీనుడైనా, స్త్రీయైనా, పురుషుడైనా ప్రతిఒక్కరు క్రీస్తు రాయబారులే. దేవునితో సమాధానపడమని బ్రతిమిలాడుకోవడము మన బాధ్యత. శిష్యులతోపాటు యెరూషలేము సంఘస్తులు క్రీస్తుకు సాక్ష్యులైయున్నారు.

4. పరిచారకులను నియమించిన సంఘము (AN APPOINTING (DEACONS) CHURCH) : (అపొ.కా. 6:1-7) పరిచారకులను ఎలా నియమించాలో యెరూషలేము సంఘములో జరిగినది ఒక నమూనాగా తీసికోవచ్చు. సంఘ నాయకులు ఏడుగురు కృప కలిగిన మనుష్యులను ఎన్నుకొనినట్లు చూడగలము. సంఘములో వేరువేరు క్రైస్తవులకు వేరువేరు పనులున్నాయి. అపోస్తలులు (పెద్దలు) ముఖ్యంగా వాక్యము బోధించడము, నేర్పడము, ప్రార్థించడము కోసము నియమించబడ్డారు. కాబట్టి మరో ఏడుగురిని ఆహారము పంచిపెట్టే పరిచారకులుగా నియమించారు. కాలక్రమేణా ఇటువంటి పనులు చేసేవారిని పరిచారకులుగా పిలిచారు (1తిమోతి 3:8-10), ఎన్నుకోబడిన ఈ ఏడుగురు, ఈ పని చేయడానికి ఆత్మతో జ్ఞానముతో నిండుకొనిన వారైయుండాలని అపోస్తలులు చెప్పారు. ఇదే పరిస్థితి నేటి మన సంఘాలకు అనుసరించడానికి ఆదర్శమైంది. యెరూషలేము సంఘము మనకు మంచి మాదిరిని ఇచ్చింది.

పరిచారకులు అనేమా గ్రీకులోను ఇంగ్లీషులోను ఒకటే రీతిగా ఉంది గ్రీకులో Deacons అంటారు. లేఖనాల ప్రకారము పరిచారకుల ఎంపిక వారి పాత్ర ఆలోచిస్తే అపోస్తలుడైన పౌలుగారు అన్నట్లుగా ఎఫెసీ 3:7 ప్రకారము ఇది దేవుని కృపావరమే. దేవుడే కావలసిన శక్తిని మనకు ఇస్తాడు. పరిచారకుడు సేవకుడు అనేది అధికారంతో కూడుకొనినది కాదు. ఇది ఒక బాధ్యత. సంఘములో మంచి సాక్ష్యము కలిగి పరిశుద్ధాత్మతో నిండుకొని మంచి జ్ఞానవంతులై దీనులైన సోదరులను సంఘంలో పెద్దలు గుర్తించి, వారిని ఈ పనికి పరిశుద్ధాత్మ ప్రేరణతో నిర్ణ ఇస్తారు. అధ్యక్షులు (పెద్దలు) ఆత్మీయ అవసరాలు తీర్చడానికి ప్రయాసపడాలి. పరిచారకులు Deacons శరీర అవసరాలు తీర్చడానికి ప్రయాసపడాలి. వారు తమ

సమయాన్ని వాక్యపరిచర్యకు, ప్రార్ధనకు వినియోగించడము మంచిది. సంఘంలో అర్హులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగించాలి. అయినా నేటి నాయకులైన అనేకమంది బాధ్యతలను తమకు తామే ఉంచుకొని ఇతరులతో పంచుకోవడాన్ని ఇష్టపడరు ఇది సరియైన పద్ధతికాదు. ఈనాటి సంఘాలలోని పరిస్థితులు చాలా విచారకరముగా కనబడుత్తున్నాయి. బాగా ప్రార్ధన చేసిన తరువాతే ఎంపిక చేయాలి. సంఘము పని ఎంపికకి (జప్త్రశీశింవ) నియామకము (బాజూజూశీఱత్) ఎలక్షన్ కాదు. సంఘాల్లో ఎలక్షన్ బహు విచారకరము, శోచనీయము. ఇది ఎన్నటికి వాక్యానుసారము కాదు. ఆధ్యాత్మికతే అత్యంత ప్రధాన లక్షణము. 1) వారు తిరిగి జన్మించాలి, 2) మంచి పేరు ప్రఖ్యాతులు కలిగినవారై యుండాలి. 3) పరిశుద్ధాత్మతో నిండుకొనినవారై యుండాలి. 4) ఆత్మజ్ఞానము గలవారై యుండాలి. 5) విశ్వాసము గలవారై యుండాలి. దేవుని ప్రతినిధులుగా ఇలాంటివారిని నియమించాలి. ఇది సంఘం పట్ల దేవుని నమూనా.

5. హింసించబడిన సంఘం (A PERSECUTED CHURCH): (అపో.కా. 8:1–8)అది సంఘానికి కష్టాలు ప్రారంభము అయ్యాయి. పాత యూదమత వ్యవస్థ యేసుక్రీస్తు సంఘాన్ని వ్యతిరేకించడము ఆరంభించింది. ప్రభువైన క్రీస్తుకోసము చనిపోయిన మొదటి క్రైస్తవుడు స్తెఫను. ఇతడు మొదటి హతసాక్షి సెఫసును రాళ్ళతో కొట్టి చంపారు.

స్తెఫను అనుభవించిన చిత్రహింసలు, విషాద సంఘటనలకు సంఘము తల్లడిల్లిపోయినది. అనేక యుగాల వరకు లెక్కలేనంతమంది విశ్వాసులకు స్తెఫను బలమైన ఆదర్శంగా నిలిచాడు. స్తెఫనును చంపిన తరువాత యూదా నాయకులు ధైర్యము తెచ్చుకొని ఇతర క్రైస్తవులను కూడా పట్టుకొని చంపడానికి నిర్ణయించారు. ఆ కారణముగా ఎక్కువమంది విశ్వాసులు యెరూషలేమును వదలి యూదయ సమరయ ప్రాంతాలకు చెదిరిపోయారు. క్రైస్తవులను భయంకరముగా హింసించినవాడు సౌలు అనే యూదుడు. 1) "స్త్రీ పురుషులను బంధించి యెరూషలేముకు తెచ్చుటకు అధికారము పొందాడు" (అపో.కా. 9:2) 2) "యెరూషలేములోని పరిశుద్ధులకు ఎంతో కీడు చేసాడు" (అపొ.కా. 9:13) 3) "యెరూషలేములో ఈ నామమును (యేసు నామము) బట్టి ప్రార్ధన చేయువారిని నాశనము చేసిన వాడితడే కాడా" (అపొ.కా. 9:21) సంఘాన్ని సమూలంగా నాశనము చేయాలని కంకణము కట్టాడు. అయినా విశ్వాసులు హింసను ఆనందంతో అనుభవించారు. హింస అంటే చిన్న సంగతి కాదు. సామాన్య ప్రజల అగ్రహము కట్టలు తెంచుకుంది. రక్తపిపాసులు రెచ్చిపోయి యెరూషలేములో కల్లోలము సృష్టించారు. హింసకులు క్రైస్తవులు కూడుకున్నప్పుడల్లా చెల్లాచెదురు చేసారు. సౌలు నేతృత్వములో రాత్రిపూట క్రైస్తవుల ఇండ్లపై దాడిచేసి స్త్రీలనేమి పురుషులనేమి బయటకు ఈడ్చుకొచ్చి జైళ్ళలో పెట్టారు. యేసుక్రీస్తు నందలి తమ విశ్వాసాన్ని విడిచి పెట్టేలా సాయశక్తులా ప్రయత్నించారు. యెరూషలేము క్రైస్తవులు కొరడాలతో కొట్టించుకున్నారు. తీవ్రముగా దెబ్బలు తిన్నారు, కొందరైతే మరణించారు. యెరూషలేము అంతటా ఉన్మాద పరిస్థితి నెలకొంది. పల్లెత్తు మాట కూడా అనని విశ్వాసులను ప్రతిరోజు కొరడాలతో కొట్టడం, హింసించడం సర్వసాధారణమై పోయింది. అధిక సంఖ్యాకులు నగరము విడిచి పారిపోయారు (అపొ.కా. 8: 1) "హతసాక్షులు రక్తము సంఘానికి బీజము" అనే నానుడి అక్షరసత్యం.

మన జీవితాల్లో ఎదురయ్యే వాటిని మనము శ్రమలు, దుఃఖాలు, పరీక్షలు, నిరుత్సాహాలు, నష్టాలు అని ఏవేవో పేర్లు పెడతాము. శ్రమలనేవి విశ్వాసము బలపడేందుకు దేవుడు ఉపయోగించే సాధనాలు. విశ్వాసము గురించి ఉపన్యాసాలివ్వడము తేలికే. అయితే మన బంగారాన్ని దేవుడు మూసలో వేసి దాన్లోని కాలుష్యాన్ని తీసివేస్తూ ఉండడాన్ని ఓర్చుకోవాలి. క్రైస్తవులంతా ఏదో విధంగా హింస అనుభవిస్తారని క్రొత్త

నిబంధన తెల్పుతుంది (మార్కు 13:9బీ లూకా 21:12బీ 2తిమోతి 3:12), క్రీస్తు కోసము నిందలు, అవమానాలు సహించడము నీచమైనది కాదు. అది మనకు గర్వకారణము దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలకు ఎలా స్పందించాలో అదికూడా ఆయనే చెప్పాడు. (మత్తయి 10:23,26), "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1పేతురు 4:16). అంతేకాదు క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింస పొందుదురు" (2తిమోతి 3:12), ఏ క్రైస్తవుడు కూడా శ్రమల పాఠశాలను తప్పించుకోలేదు. చివరికి సంఘాన్ని హింసించిన పౌలే తాను హింసలలో ఆనందిస్తున్నానని, దేనినైనా భరించడానికి, శక్తి నివ్వడానికి ఆయన కృపే చాలు అన్నాడు (2కొరింథీ 12:7-10). సహించిన వారమైతే ఆయనతో కూడా 2. (2 తి 2:9 జీజూవక్రీ 2:20-21)

**6. పవిత్ర పరచబడిన సంఘం (A PURIFIED CHURCH):** (అపో.కా. 8:8) "అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను" శ్రమలనుభవించినవారు శ్రమలలో తమ విశ్వాసాన్ని కాపాడుకున్న కారణాన వారు పవిత్రులై వాక్యాన్ని ప్రకటిస్తున్నారు. దీనికైనా పదును, మెరుగు, రాపిడి వల్లనే వస్తుంది. మనల్ని మన సంఘాన్ని ఎలా మెరుగుపెట్టాలో ఆయనకే తెలుసు (యెషయా 49:2), మనల్ని పరిశుద్ధపరచడానికి కొన్నిసార్లు సుత్తి దెబ్బలు, సమ్మెట దెబ్బలు, మరికొన్నిసార్లు హింసలతో రంధ్రాలు చేస్తాడు. ఒక చెక్కను ఎంత ఎక్కువగా చిత్రీపడితే అంత నునుపుగా అందంగా తయారవుతుంది. ఓ శుభ దినాన్న బండరాళ్ళు చదును అవుతాయి. వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్టు కూర్చుని యుండును... వెండి బంగారములను నిర్మలము చేయు రీతిని ఆయన వారిని నిర్మలులను చేయును" (మలాకీ 3:3). పరిశుద్ధులను మరింత పవిత్రులనుగా చెయ్యాలని చూసే మన తండ్రికి పరిశుద్ధపరిచే అగ్నిజ్వాలల విలువ తెలుసు. ఎక్కువ విలువగల లోహము గురించి కంసాలి ఎక్కువ శ్రద్ధ తీసుకొంటాడు. అవసరాన్ని బట్టి దాని అగ్నిలో బాగా కాలుస్తాడు. బంగారము అగ్ని చేత శుద్ధి చేయబడునట్లు, యెరూషలేము సంఘ విశ్వాసము అగ్నివంటి మహాశ్రమలచేత శుద్ధీకరించబడినది. పాఠకులారా! మన బలిపీఠము మీద ఉంచాలి. అగ్నికొరకు ఎదురుచూడాలి. మనము రెచ్చిపోకుండా. గర్వించకుండా ఉండడానికి, మన అహం పోవడానికి కొన్నిసార్లు ప్రభువు శ్రమల ద్వారా పరిశుభ్రపరుస్తాడు. ఈ కృపాయుగములో ప్రభువు విధానము ఇదే. ఇంతవరకు, ఇకముందు కూడా కొనసాగే విధానము ఇదే. ప్రభువులో ఉన్నవారిని శుద్ధిపరచే కార్యక్రమము ఇదే. సంఘ జీవితంలో ప్రతి కార్యక్రమము పరిశుద్ధముగా ఉండవలసిన అవసరత ఉంది. క్రైస్తవులు పరిశుద్దులుగా ఉండడానికి ఇదొక మెట్టు. వారు కొన్ని దినముల మట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలు పొందవలెనని మన మేలు కొరకే ఆయన శిక్షించుచున్నాడు" (హెబ్రీ 12:10). మన ప్రభువైన యేసును పోలి పవిత్రముగా ఉండడమే మన ప్రధాన ధ్యేయము. మన ప్రమాణము దేవుడే. తన పరిశుద్ధతలో పాలు పొందడము కోసము ఆయన మనలను క్రమశిక్షణలో పెడతాడు. మొదటిగా క్రీస్తు బలియాగము వలన మనము పరిశుద్ధులము అయ్యాము. అయితే అది రక్షణలో మొదటి మెట్టు మాత్రమే. మరో విధమైన పరిశుద్ధత వుంది, అది మనలను కృంగదీయడానికి కాదు. మనలను సంపూర్ణులనుగా చేసి దేవుని సేవకు సిద్ధపరుస్తుంది. మనలను మరింత పరిశుద్దులుగా చేయడానికి రకరకాల కష్టాలను, హింసలను క్రమశిక్షణ రూపంలో పంపుతుంటాడు. అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యంలో ప్రవేశింపవలెను" (అపో.కా. 14:22) అని పౌలు చెప్పాడు.

7. జీవించుచున్న సంఘము (A LIVING CHURCH): అపో.కా. (5.2:46-47)"మరియు

వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయ పొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి.
మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను". ఆది సంఘము నిశ్చయముగా జీవించిన సంఘము. కారణము యూదా యాజకులైన అనేకులు క్రీస్తునందు విశ్వాసముంచారు. వాళ్ళు వచ్చి సంఘములో చేరారు. ఆదిమ సంఘము పరిశుద్ధాత్మ ద్వారా శక్తిపొంది, విశ్వాసములో ఐక్యత కలిగి ఒకరి భావాలు ఒకరు పంచుకోవడము, క్రమశిక్షణ జీవితము కలిగి ఉండడము, సన్నిహిత సంబంధము కలిగి ఉండడము, ఇవన్నీ వారి జీవనశైలిగా మారాయి. అందుకే అది సంఘాల కోసము జీవము గల సంఘము. అనుదినము సువార్త ప్రకటన, ప్రార్థన, బాప్తిస్మము, రొట్టె విరవడము ఆ సంఘములో కనిపిస్తాయి. దేవుని కృప ద్విగుణీకృతము అయింది.

ఈ రోజు మన సంఘాలు ప్రథమ సంఘము వలె లేకపోతే ఇప్పుడు వెంటనే ఆ విధముగా మారడానికి ప్రార్థించాల్సిన అవసరము ఉంది. ఈ ఆదిమ సంఘముల లూకా ఈ భాగంలో వివరించాడు. జీవించుచున్న సంఘము యొక్క ముఖ్యమైన నాలుగు అంశాల కొరకు సంఘ విశ్వాసులు తమ్మును తాము సమర్పించుకొన్నారు.

మొదటిది: అపొస్తలుల బోధ వారికి మనవలె క్రొత్త నిబంధన గ్రంథము లేదు. వారు కేవలము పాత నిబంధన మాత్రమే కలిగి ఉన్నారు.

రెండవది: సహవాసము – క్రైస్తవ ఎదుగుదలకు సేవ అభివృద్ధికి సహవాసము అవసరము.

మూడవది: రొట్టె విరచుట ఆది సంఘంలోని విశ్వాసులు రొట్టె విరుచుటకు తమ్మును తాము సమర్పించుకున్నారు.

నాల్గవది: ప్రార్థన – ప్రార్థన కంటే ఆధ్యాత్మిక జీవితానికి ఎక్కువ అవసరమైనది, ప్రాముఖ్యమైనది మరేది లేదు. ఈ నాలుగు విషయాలలో వారు ఎడతెగక ఉన్నారు..
జీవించుచున్న సంఘము యొక్క లక్షణాలు ఇవే.

**★కావాలి★ ★కావాలి★ ★కావాలి★**

యేసు అనుచరుల పరిచర్య బహు బలంగా విస్తరిస్తున్న పక్షాన సేవకులు కావలెను. మిషనరీ పరిచర్య దర్శనము కలిగినవారు ఆంధ్ర, తెలంగాణాలోని క్రొత్త జిల్లాల్లో విస్తరించాము. "కోత విస్తారముగా ఉన్నది". పనివారు తక్కువగా ఉన్నందున మిషనరీ దర్శనము కలిగిన వారు యేసు అనుచరులతో కలిసి పనిచేయుటకు ఆసక్తి కలిగినయున్న వారు మమ్మల్ని కలిసి సంప్రదించగలరు.
సెల్ నెం.: 7660002400, 7660002419, 7660002420, 7660002421, 7660002422

# ఎదురుపడెను



– పూడి జోసఫ్ జయబాబు

**ఉపోద్ఘాతం:** జీవితము ఓ యాత్ర వంటిది. ఎవరెవరో ఎదురౌతుంటారు... ఎవరెవరికో ఎదురుపడుతుంటాము. తెలిసిన వారైతే కాస్త మాటా మంచి పంచుకోవాలనుకోవడము సహజము. వారు ఆర్చేవారు తీర్చువారని కాదుగాని ఉన్న బాధను చెప్పుకుంటే తాత్కాలికంగా మనసు కొంచెము తేలిక పడుతుందన్నది ఓ ఆశావాదము. అలాగని అయినవారికి కానివారికి ప్రతిది చెప్పుకుంటూ పోతే ఒక్కోసారి చాలా చిక్కుసమస్యలేర్పడుతుంటాయి. వెనకటికి ఒకాయన తన చేతి బొటన వ్రేలికైన గాయాన్ని గూర్చి ఎదురైనవారికెల్లా చెప్పడమే కాకుండా కట్టువిప్పి మరీ చూపేవాడట. విప్పి... కట్టి.... విప్పి... కట్టి... యిలా పదేపదే చేయడములో ఆగాయము కాస్తా పెద్దదై పుండులా తయారయ్యింది. ఇంకేముంది? డాక్టర్ గారికి చూపిస్తే అర్జంటుగా వ్రేలు తీసెయ్యాలన్నారట. నీకొచ్చే కష్టాలు కడగండ్లలో సహాయానికై ఎవరెవరికి ఎదురుపడుతున్నావో... ఏమో. చెట్టుకెదురు పడేవారొకరైతే పుట్టికెదురుపడేవారు మరొకరు. ఎవరెవరికో ఎదరుపడుతుంటారు. ఎవరివలన ఏసమస్య తీరినా తీరకపోయనా, మనలో ఎవ్వరి వలనా తీరని అందరి సమస్య ఒకటుంది. అది మరణకరమైన పాప సమస్య. ఈ సమస్య తీరాలంటే నిత్య మరణము నుండి తప్పింపబడి నిత్యజీవాన్ని పొందుకోవాలంటే ప్రతి వ్యక్తి ఎదురుపడాల్సిందొక్కరికే.. ఆయన ప్రభువైన యేసు.

**ఎదరుపడెను:** గెరాసేనుల దేశంలో అపవిత్రాత్మపట్టిన వాడొకడు సమాధులలో నుండి వచ్చి, యేసుకెదురుపడ్డాడు (మార్కు 5:2). అతని జీవితముమొత్తము మీద అతడు చేసిన ఓ మంచి పని యేసుకెదురుపడటము. యేసుకెదురుపడటము సంగతలావుంచితే కొందరు ఫాదిరిగారికెదురుపడటానికే ఇష్టపడరు. తీరా ఎదురుపడ్డకాడ్నుంచి ప్రార్ధనకు రాకుండా ఎక్కడికి వెళ్తున్నావని అడుగుతారేమో? ఎందుకొచ్చిందన్నట్లు అంతదూరాన చూసి, ఇక్కడే ఏప్రక్క సందులోకో మెల్లగా జారుకునే ప్రబుద్ధులు కూడా లేకపోలేదు. ఒకవేళ ఎదురుపడినా, ఏవో సాకులు చెప్పజూస్తారు (మత్తయి 22:5). లోకవ్యాపకాలతో దేవుని సన్నిధిని నిర్లక్ష్యము చేయడము ఎంతైనా శోచనీయము. తద్వారా ఎందరో ఎన్నెన్నో దైవదీవెనలు పొగొట్టుకొంటున్నారు. ఆయన రాజ్యాన్ని నీతిని మొదట వెదికేవారముగా ఉంటే, మనకేమి కావాలో దేవునికి బాగా తెలుసు. ఈ సందర్భలో నా వ్యక్తిగత అనుభవమొకటి తెలియజేయాలని ఆశిస్తున్నాను. నేను ఆంధ్రా యూనివర్సిటీలో బీ.నా.నాష కోర్సు పూర్తి చేస్తున్న రోజులవి. విశాఖలోనే యస్.వి.విద్యాపీఠ్ వారి

ఆధ్వర్యంలో ఉన్న కళాశాలకై అధ్యాపకుల ఎంపిక తాలూకు నోటిఫికేషన్ పేపర్లో చూసి నేనూ అప్లై చేశాను. ఇంటర్వ్యూ మెమో వచ్చింది. ఆదివారము ఉదయము ఎనిమిదింటికి మా సబ్జెక్టువాళ్ళు హాజరు కావాల్సిఉంది. చర్చికి వెళ్లడమా? ఇంటర్వ్యూకి వెళ్ళడమా? మీమాంసలో పడ్డాను. ఒకటి ఆత్మసంబంధమైందైతే రెండోది శరీర సంబంధమైన ఆలోచన. ఈ రెండు విధాల ఆలోచనల మధ్య మానసికంగా నలిగిపోయాను. దేవుని మహాకృపను బట్టి ఆరాధనకు వెళ్లేందుకే నిర్ణయించుకొన్నాను. అయిననూ ఆ ఉద్యోగాన్నే గనక నాకివ్వాలని ప్రభువు అనుకొంటే ఆ పని ఆయనకేపాటిది చెప్పండి. ఆరాధన అయ్యాక హాస్టలికి తిరిగొచ్చాను. సండే (స్పెషల్) మిల్స్ చేశాక.... సాయంత్రము ఎటైనా షికారుకన్నట్లు వెళ్దామని ఆలోచించి నేనూ నా ఫ్రెండొకాయన కలసి దగ్గర్లోనే ఉన్న ఇంటర్వ్యూ స్పాటికి సరదాగా నడుచుకుంటూ వెళ్లాము. ఇంటర్వ్యూ జరుగుతుందెవరికని అడిగితే మేథమెటిక్స్ వారికని చెప్పారు. నాకాశ్చర్యమేసింది. ఇంతకీ నేనా సబ్జెక్టుకి సంబంధించిన వాడినే అనుకున్న ప్రకారంగానే ఉదయము సుమారు ఎనిమిదింటికే మేథ్స్ వారిని ఇంటర్వ్యూకి సిద్ధము కండని అన్నారట. అయితే సెలక్షన్ కమిటీలో వారిలో వారికి దేనికో పొసగక తర్వాత చూద్దాంలే అనుకోవడంలో సాయంత్రమయ్యే దాకా మేథ్స్ జోలికిపోలేకపోయారు. ఎందుకైనా మంచిదని సర్టిఫికేట్లు పట్టుకెళ్లడము వల్ల ఇంటర్వ్యూకి హాజరయ్యాను. ఓపెన్ కాంపిటేషన్లో సెలక్టయ్యాను. దేవునికి స్తోత్రము. దేవుని సన్నిధిని కాదని ఏదో సాధించుకోవాలనుకోవడము అవివేకము. యేసుకు ఎదురుపడి, లోబడి జీవించే జీవితము ధన్యము. అపవిత్రాత్మచే పీడింపబడుచున్న వ్యక్తి యేసుకు ఎదురుపడ్డాడు. సోదరుడా! సోదరీ! యేసుకు ఎదురుపడ్డావా? లోబడ్డావా?

**స్వస్థచిత్తుడాయెను:** అపవిత్రాత్మ పీడితుడైన అతని నివాసము సమాధుల స్థలము. అతన్ని సంకెళ్లతో బంధించి సాధుపర్చాలన్న ఊరి వారి ప్రయత్నాలు ఫలించలేదు. అసలు అతనిక కావాల్సిన ట్రీట్మెంట్ బంధించడము కాదు. అతనికున్న బంధకాలు తెంచివేయడమే. అవును. అతడు అపవాది చెరలో పాప బంధకాల్లో ఉన్నాడు. అపవాది చెరనుండి విడిపించి, పాసబంధకాల నుంచి విముక్తి కలుగజేయగలిగినవాడు ఒక్కడే. ఆయన ప్రభువైన యేసు (యెషయా 61:10). సరిగ్గా ఆ యేసుకు ఎదురుపడ్డాడా వ్యక్తి. రాత్రనక పగలనక సమాధుల్లో కొండల్లో కేకలువేస్తూ తన్ను తాను రాళ్లతో గాయపర్చుకుంటూ తిరిగే అతడు యేసుకు ఎదురుపడ్డాడు. జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారం, ద్వేషాలు, కలహము, మత్సరాలు, క్రోధాలు, కక్షలు, భేదాలు, విమతాలు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైన శరీర కార్యాలనే రాళ్లతో ఎందరు ఇటు శరీరాన్ని, అటు ఆత్మను గాయపర్చుకోవటము లేదూ? సిగరెటు ఆరోగ్యానికి హానికరమనే హెచ్చరిక వాటి ప్యాకెట్ పై కూడా ఉంటుంది. అయినా అనేకులు సిగరెట్టు కాలస్తుండటంవల్ల తమ శరీర ఆరోగ్యాలకు వాతలు వేసుకుంటున్నారు. చాలామంది మత్తుపానీయాలకు బానిసలై తమ ఇల్లు, ఒళ్ళు కూడా గుల్ల చేసికొంటున్నారు. భార్యాబిడ్డల

క్షేమాన్ని పట్టించుకోవడము మాట అటుంచి వారి కన్నీళ్లకు కారకులవుతున్నారు. ఎవరెవరి జీవితాల్లో ఎటువంటి గాయాలున్నాయో.. ఏమో మనయతిక్రమ క్రియలను బట్టి యేసు గాయపర్చబడ్డాడు. ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుతుంది (యెషయా 53:5). అతడు స్వస్థపరచుయేసుకు ఎదురుపడ్డాడు. అంతట యేసు అపవిత్రాత్మా, ఈ మనుష్యుని విడిచిపొమ్మని వానితో చెప్పాడు. నీ పేరేమని అడిగినప్పుడు వాడు నా పేరు సేన, ఎందుకంటే మేము అనేకులమని చెప్పి తమ్మును ఆ దేశంలోనుండి తొలివేయవద్దని ఆయన్ను ఎంతో బతిమాలుకొన్నారు. ఇదంతా చూస్తుంటే, వీడు కాకపోతే మరొకడు. ఈ కొంప కాకపోతే మరో కొంప అన్నట్లుంది వాటి వరస. దీన్ని బట్టి ఆ ప్రాంతీయుల ఆత్మీయ దుస్థితి ఏమిటన్నది విదితమవుతుంది. అందాకా అక్కడే కొండ దగ్గర పెద్దమందగా మేస్తున్న పందులలో ప్రవేశించునట్లు తమ్మును వాటియొద్దకు పంపుమని ఆ దయ్యాలు ఆయన్ను బతిమాలుకొన్నాయి. యేసు వాటికి సెలవియ్యగా ఆ అపవిత్రాత్మలు వానిని విడిచి పందులలో ప్రవేశించాయి. ప్రవేశింపగా, ఇంచుమించు రెండువేల సంఖ్యగల ఆ మంద ఆ ప్రాంతంనుండి సముద్రపు దారిని వడిగా పరుగెత్తికొనిపోయి, సముద్రంలో పడి ఊపిరి తిరుగక చనిపోయా. ఈ సంఘటన మనకు ఆశ్చర్యాన్ని, బాధను, సిగ్గును కలిగించడము ఏమంత విశేషము కాదు. ఎందుచేతనంటే, అంత పెద్దసంఖ్యలోగల పందులు భరించలేని దయ్యాలను ఒక్కడూ ఎలా భరించాడాని ఆలోచిస్తే ఆశ్యర్యమేమరి. అతని దయనీయస్థితిని తలచుకొంటే బాధ కలుగుతుంది కూడా. ఇక, ఆపందులన్నీ, చావనైనా చస్తాము గాని ఈ దయ్యాలను మేము భరించలేము బాబోయ్ అన్నట్లు సముద్రంలో పడి చనిపో. పౌరుషానికి పడిచచ్చాయ్ అన్నట్లుందికదూ ? ఆమాత్రము పౌరుషము మన మానవ జాతికి లేకపోయిందేంటాయని గనక భావిస్తే సిగ్గనిపించడము ఎంతైనా సమంజసము. ఏమైతేనేమి? యేసుకెదురుపడ్డాడు. అపవాది చెర తొలగింది. పాప బంధకాలు విడిపోయాయ్. స్వస్థచిత్తుడయ్యాడు. బ్రతుకు మారింది. దేవునికి స్తోత్రము.

**ప్రకటించెను:** పందులు మేపుచున్నవారు పారిపోయి పట్టణాలలోను, గ్రామాలలోను జరిగిన సంగతి తెలియజేశారు. జరిగింది చూడవెళ్ళి యేసునొద్దకు వచ్చినవారు సేన అను దయ్యాలు పట్టినవాడు బట్టలు ధరించుకొని, స్వస్థచిత్తుడై కూర్చుండిఉండటము చూచి భయపడ్డారు. ఇది కూడా వారి ఆత్మీయ దుస్థితికి నిదర్శనమే. పరలోకములో అయితే మారుమనసు పొందు ఒక్క పాపి విషయమై దేవుని దూతలయెదుట ఎంతో సంతోషము (లూకా 15:10). జరిగింది చూచినవారు దయ్యాలు పట్టినవానికి కలిగిన స్థితియు పందుల సంగతియు ఊరివారికి తెలియజేయగా తమ ప్రాంతాలు విడిచిపొమ్మని వారాయనను బతిమాలుకోవడము మొదలెట్టారు. పందులు విలువ లెక్కకట్టుకోవడము వారికి చేతనయిందిగాని ఒక ఆత్మ రక్షింపబడటంలో గల విలువ మాత్రము అర్ధము కాలేదు. వెళ్ళిపొమ్మని బతిమలాడుతుంటే రక్షకుని హృదయము ఎంత విలవిలలాడిందో గదా! నిన్ను, నన్ను మనందర్ని ఎన్నో రీతులుగా ప్రభువు

దర్శిస్తూనే ఉన్నాడు. ఎన్నిసార్లు నీ హృదయాన్ని తట్టితే నిర్లక్ష్యము చేశావ్? ఎన్నిమార్లు ఆయన్ను హృదయానికి వెలుపలే నిలువబెట్టి ఏడ్పించావ్? సోదరుడా! సోదరీ! ప్రేమామూర్తి యేసు ఇపుడు ప్రత్యేకంగా నీతో మాట్లాడుతున్నాడు. వెళ్లిపొమ్మంటూ బతిమలాడతావని కాదు సుమా?! ఆయన నిన్ను సమీపిస్తుంది. నీవాయన్ను వేడుకోవాలని పశ్చాత్తాప హృదయంతో వేడుకోవాలే గాని ఎంతటి పాపియైనా సరే.. జాలిపడి బహుగా ప్రేమించే దేవుడు (యెషయా 55:6,7). సరే .. ఆయన దోనెయెక్కినప్పుడు, దయ్యాలు పట్టినవాడు ఆయనయొద్ద తన్నుండనిమ్మని ఆయనను బతిమాలుకొన్నాడుగాని ఆయన వానికి సెలవియ్యక – నీవు నీ యింటి వారి యొద్దకు వెళ్లి, ప్రభువు నీయందు కనికరపడి, నీకు చేసిన కార్యాలన్నిటిని వారికి తెలియజెప్పుమన్నాడు. యేసు సెలవిచ్చిన దాన్ని బట్టి అతడు తన రక్షణ సాక్ష్యాన్ని దెకపోలిలో ప్రకటింపనారంభించినపుడు అందరూ ఆశ్చర్యపడ్డారు. ఒకప్పుడు దిక్కుదెసలేక కొండల్లో సమాధుల్లో తిరుగుతూ, తన్నుతాను రాళ్లతో గాయపర్చుకుంటూ, అనేకులకు అభ్యంతకరంగా ఉన్న వ్యక్తి యేసుకు ఎదురుపడి స్వస్థచిత్తుడై అందర్ని ఆశ్యర్యపర్చగల అద్భుత సాక్ష్యము ఇస్తుండగా, యేసునుగూర్చి నీవెలాంటి సాక్ష్యాన్ని చెప్పగలుగుతున్నావ్? ఇది వ్యక్తిగతంగా విశ్వాసియైన ప్రతివ్యక్తి వేసుకోవాల్సిన ప్రశ్న. 'సాక్ష్యమిచ్చెద.. మన స్వామియేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెద' అంటూ భక్తి కవి మల్లెల దావీదు పాటలోని మాటలు మన తీర్మానము కాగలిగితే ఎంతైనా ధన్యులము. అవును, వెలిగించబడ్డ ఒక క్రొవ్వత్తిని బట్టి అనేక క్రొవ్వొత్తులు వెలిగింపబడగలుగునట్లే. ప్రభువు నామములో రక్షింపబడి వెలిగింపబడ్డ వ్యక్తి సాక్ష్యము అనేకులను రక్షణ వెలుగులోకి నడిపించేదిగా ఉండాలన్నది దేవుని చిత్తము. "వారిలో ఒంటరియైనవాడు వేయిమంది యగును. ఎన్నిక లేనివాడు, బలమైన జనమగును." యెషయా 60:22. రక్షణ సాక్ష్యాన్ని ప్రకటించి ప్రభువు కొరకు ఆత్మలు సంపాదించు.

**ముగింపు:** సోదరుడా! సోదరీ! మానవాళి రక్షణార్థము తన యౌవన రక్తాన్ని చిందించి సిలువలో ప్రాణము పెట్టిన యేసు ప్రేమకు స్పందించావా? మృత్యుంజయుడైన ప్రభువు దర్శిస్తుండగా ఆయనకెదురు పడ్డావా? సమయముండగానే ఆయనకెదుపడకపోతే ఆర్భాటంతోను, ప్రధానదూత శబ్దంతోను, దేవుని బూరతోమ పరలోకంనుండి ప్రభువు దిగివచ్చునపుడు ఆయన్ను ఏలాగు ఎదుర్కొనగలము? 'ఇదిగో పెండ్లి కుమారుడు, అతనిని ఎదుర్కొ నరండి' అనుకేక వినబడు సమయము ఆసన్నమౌతుంది. ఇప్పుడు ఎదురుపడితే, అప్పుడు ఎదుర్కొంటాము. ఇంకనూ యేసుకెదురుపడి వేడుకొన్న అనుభవము లేకపోతే, ఉన్నపాటున ఆయనకెదురుపడి పశ్చాత్తాపంతో వేడుకో నీ హృదయంలోకి రమ్మని ఆహ్వానించు. నూతన జీవము నీలో పొంగి పొర్లుతుంది. నీ బ్రతుకు యావత్తు మార్చివేస్తాడు. ఇట్టి అనుభవము గలిగి క్రీస్తు కొరకు నేను నమ్మకమైన సాక్షిగా ఉంటానని తీర్మానించుకో. దేవుడు మిమ్మును దీవించునుగాక !

# విశ్వాసమే, స్వస్థతకు మూలం



మెంటే దయారాజగిరి
నిడదవోలు 9985882920

.. నేటి మన ధ్యాన వాక్య భాగము మత్తయి సువార్త 8:1-13 వచనాల భాగము. ఈ భాగంలో మనకు ఇద్దరు వ్యక్తులు కనబడుతున్నారు. ఒకరు “కుష్టు రోగి”, రెండవ వారు “శతాధిపతి”. ఈ ఇద్దరి వృత్తాంతాలను మనము దేవుని నడిపింపుతో, ధ్యానించడము ద్వారా, మన ఆధ్యాత్మిక భక్తి జీవితాన్ని మెరుగు పరచుకొని, మన ప్రభువుకు అంటే కారణ యోగ్యులుగా జీవిద్దాము. ఈ ఇద్దరి వృత్తాంతాల ద్వారా మనము నేర్చుకునే అంశము... “విశ్వాసమే స్వస్థితకు మూలం”. ద్యానిస్తున్నప్పుడు దేవుడు మనందరి శరీరాత్మలను తన వశము చేసికొనును గాక.. ఆమేన్.

విశ్వాసము అనగా “నమ్మిక”. ఈ నమ్మకము మన అద్వితీయ నాధుడైన ప్రభువు నందే వుంచాలి. మనుష్యులను నమ్ముకొనుట కంటె, రాజులను నమ్ముకొనుట కంటె మేలయినది మన నాథుని నమ్ముకొనడము, ఆశ్రయించడము, వెంబడించడము పరమ రాజ్య నివాసులుగా చేయడానికి సంసిద్ధుడుగా వున్న మన ప్రభువు దినమెల్ల తన చేతులు చాపియున్నాడు. మన కొరకు ఎదురు చూచుచున్నాడు. ఆయన పరిశుద్ధ బాహువులో, ఆయన రెక్కల నీడలో దాగివుందాము. మన ఆశ్రయ దుర్గమైన దేవుడు. సమాధానకర్త శాంతి ప్రధాత కనికరముగల నిజమైన దేవుడు మన దేవుడు. అట్టి దేవుని కలగియున్న మనము ధన్యులము. యెషయా 64 : 4 వచనం “ తన కొరకు కనిపెట్టు వాని విషయమై నీవు తప్ప, తన కార్యము సఫలము వేయు మరి ఏ దేవునిని ఎన్నడు ఏ కాలమున చూచియుండలేదు. అట్టి దేవుడు కలడన్న సమాచారము మనుష్యులకు వినబడ లేదు. అట్టి సంగతి వారికి తెలిసియుండలేదు.” ఈ వాక్యం మనలో ఎంతో అతిశయాన్ని, ధైర్యాన్ని పుట్టిస్తుంది. ఆయనను సేవించే జనాంగముగా మనము, జన్మించినందుకు ఆయనకు ముందుగా స్తుతి చెల్లించవలసిన వారముగా వున్నాం. దేవునికొరకు ఎదురు చూచువారముగా వుండి నూతన బలము పొందుకుందాం..

మన పాఠ్యాంశము మత్తయి 8: 1-13 ఈ అంశానికి పై భాగములో చూస్తే ఆయన సాధారణంగా కొండ మీద ప్రసంగము చేసే వారు. ఎత్తైన ప్రదేశము మీద నిలువబడి, అందరికీ వినబడేటట్లు ప్రసంగము చేసేవారు. శాస్త్రులవలె గాక అధికారము గలవానివలె ప్రసంగము చేసేవారు. మన ప్రభువు సర్వాధికారి. ఎవరైనా అధికారంతో చెబితే తప్పక లోబడతారు. ఆయన మాటలలోని జ్ఞానానికి, చతురతకు ఉపమాన రీతి బోధనకు కనికరయుత పలుకులకు, ప్రజలు ఆకర్షితులై, ఆయన స్వస్థత, అద్భుత కార్యాలకు ఆశ్చర్య -చకితులై, బహుజన సమూహము ఆయన వెంటే వుండేవారు. ఆయన 31/2 ఏండ్ల పరి చర్యలో ఆయనకు విశ్రాంతి లేనే లేదు. అవిశ్రాంత, నిరంతర పరిచర్య ఆయన సాగించారు. మరల రాత్రి వేళ కొండ మీదకు వెళ్ళి ప్రార్థించేవారు, సంపూర్ణ, పరిపూర్ణ విజయవంతమైన పరిచర్యకు ప్రార్ధన ఎంత ఆవశ్యకమా అనే మాదిరిగా మనకు బోధించారు. ప్రార్ధన లేని పరిచర్య సత్ఫలితాన్ని ఇవ్వలేదు. దైవపరిచారకులు, బోధకులు ఎడతెగక ప్రార్థించాలని హెచ్చరించ బడుతున్నారు,

ఆయనను ప్రత్యక్షంగా చూస్తూ, ఆయనతో పాటు సంచరించిన వారి కన్నులు, పాదములు ఆయన బోధనలను విన్న వారి చెవులు ఎంత ధన్యములు ! ఆయనను చూడక పోయినను, విశ్వసిస్తున్న మనము మరింత ధన్యులము. ఆయనలో అంటు కట్టబడి ఫలించే వారంగా వుందాము. ఒక కుష్టు రోగి వచ్చి, ఆయనకు మ్రొక్కి "ప్రభువా నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను" ఆనాటి కాలములో కుష్టురోగులను శాపగ్రస్తులుగా, అంటరాని వారుగా భావించేవారు. వారిని ఊరి వెలుపల వుంచేవారు, ఆ పరిస్థితలలో, ఆ రోగి ధైర్యముతో తెగించి, తృణీకారమునకు, నిందలకు వెరువక, తన పట్ల వారు కనబరుస్తున్న అసహ్యాన్ని సహితము సహించి, వచ్చి, ఆయన వద్దకు చేరుకున్నాడు. దేవుని పట్ల అతనికున్న విశ్వాసము, ఆయనను కనుగొనాలనే ఆశ, స్వస్థ పడాలనే కోరక, ఆ బంధకాలన్నీ ఎదిరించి ప్రభువు దగ్గరకు రావడానికి అవకాశము కల్గించాయి. ఎన్నో ఏండ్ల నుండి శారీరక బాధతో, మానసిక వ్యధతో అవమానంతో ఊరి పొలిమేర వెలుపల దుర్భర జీవితము గడుపుతున్న అతను ఆ అంధ కారంలోనే మ్రగ్గి పోకుండ, స్వస్థ చిత్తుడు అవుతాననే బలమైన విశ్వాసముతో, దేవుని పై ఆశతో సమాజములోకి ధైర్యముగా అడుగు పెట్టాడు మనుష్యులు పెట్టు నిందలకు దూషణలకు తిరస్కారాలకు వెరువక, అననుకూల పరిస్థితుల్లో కూడా దేవునిని వెంబడించాలనే అద్భుత సత్యాన్ని మనమునూ గ్రహించాలి. ఆ రోగి వచ్చి ప్రభువుకు మ్రొక్కాడు. ఏమంటున్నాడంటే... ప్రభు ! నా నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను. ఎంత సంస్కారము ప్రదర్శిస్తున్నాడో చూడండి దేవుని పట్ల మనము కల్గి వుండే భక్తి విశ్వాసాలు, మనకు వినయ విధేయతేలను గొప్ప సంస్కారాన్ని, ఉన్నత వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని ఇస్తాయి.. ఎందుకంటే ఆయన యందు భయభక్తులే జ్ఞానానికి మూలము, ఆయనని ఆశ్రయించి, వెంబడిస్తే చాలు మన మార్గాలు జీవ మార్గాలుగా మారతాయి, మన ఆలోచనా విధానము, జీవిత విధానము, ప్రవర్తనా విధానం అత్యద్భుతంగా మారిపోతాయి. ఆయన తేజస్సు మనలోకి ప్రసరిస్తుంది. అనేక మందికి మనం ఆశీర్వాద కారకులం అవుతాము. మనలను చూసి, మనమే ఆశ్చర్య చకిమయ్యేలా దేవుడు మనలను మార్చుతారు. గొంగళి పురుగు వంటి మన పాప జీవితాన్ని అందమైన సీతాకోక చిలుక వలె రూపాంతరము చేయు కరుణామయు డు మన దేవుడు, వినయ మనస్సుతో, మన జీవితంపై ఆయన అధికారాన్ని వప్పుకుందాము. ఆయన మన పక్షాన వున్నప్పుడు మనము ఈ లోకాన్ని జయిస్తాము. జీవమైనా, మరణమైనా ఆయనలోనే పొందుదాము. ఆ రోగి, నన్ను శుద్ధునిగా చేయమని అడిగటము లేదు. నీ కిష్టమైతే నన్ను శుద్ధునిగా చేస్తావు అని ఆయన చిత్తానికి విధేయుడుగా లోబడుతున్నాడు. దైవచిత్తాను సారముగా మనము జీవించాలి. ఆయన చిత్తమే మన జీవితములో నెరవేరునట్లు మనము ఆయనను ప్రార్థించాలి అని ఈ సంఘటన, ద్వారా నేర్చుకుందాము. ఎందుకంటే పలుమార్లు మన ఇష్టానికి ప్రాధాన్యత ఇస్తాము. మన కోరికలు, అభిష్టాలు తీయన చిత్తంలో వున్నవా? లేవా? అని ఆలోచించం. ఎందుకంటే మన కోరికలు అంత బలీయమైనవి – కొన్ని సార్లు అపజయాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. దేవుని బిడ్డలుగా, ఏదైనా ముఖ్యమైన నిర్ణయము చేసుకోవలసి వచ్చినప్పుడు, తప్పక ఆయన యొద్ద విచారణ చేయాలి. "నీ చిత్తమే సిద్ధించుగాక" అని ఆయనను వేడుకోవాలి. ప్రభువైన యేసు, తను పొందబోవు శ్రమానుభవము గుర్చి, ముందుగా తెలిపియుండియు, తన తండ్రి యైన యెహోవా దేవుని చిత్తాన్ని. నెరవేర్చి, మనకు మాదిరిని చూపారు, మరణానికి అప్పగింపబడక మునుపు, గెత్సమనే తోటలో, ఎంతో వేదనతో, శ్రమతో! దుఃఖముతో చేమట

రక్తముగా మారునంతగా, విశేషమైన ప్రార్థన సల్పి, తన శ్రమానుభవాన్ని ఎదుర్కొవడానికి కావలసిన, మానసికి స్థైర్యం కొరకు వేదన చెందుతూ, ఆతురపడుతూ, దేవునికి ప్రార్థన సమర్పిస్తూ" నీ చిత్తమైతే ఈ గిన్నెను నా మొద్ద నుండి తొలిగించుమని" వేడుపోవడము మన కందరకు విదితమే. తన శ్రమల గిన్నెలోనిది త్రాగవలసియున్నదని ఎరిగినవాడై, తన తండ్రి చిత్తానికి విధేయత చూపడము ద్వారా మనకు మాదిరిని కనబరుస్తున్నారు. ఎప్పుడైతే, దేవుని చిత్తానికి విధేయుడుగా ఆ కుష్టు రోగిని ఆయనను వేడుకుంటున్నాడో ఆ సమయములోనే దేవుని కరుణా ప్రసన్నత ఆ రోగి పై కురవడము వెలదలయ్యింది. వెంటనే ఆయన చెయ్యి చాపి మట్టి.. నాకిష్టమే నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగానే ఆ రోగి శుద్ధుడయ్యాడు. ఎంత ధన్యుడు!

అనంతరము ఆయన ఎవరితోనూ చెప్పుకు సుమీ, కాని నీవు వెళ్ళి, వారికి సాక్షార్థమై నీ దేహమును యాజకునికి కనబరుచుకొని, మోషే నియమించిన కానుక సమర్పించుమని వానితో చెప్పెను. మోషే ధర్మ శాస్త్రము ప్రకారము, కుష్టు రోగులను అసవిత్రులుగా భావించి వారిని, ఊరి పాళెమునకు వెలుపల నివసించేవారు. సమాజములో వారిని కలవడానికి అనుమతించే వారు. కాదు, యాజకుడు, ఆవ్యాధిని నిర్ధారించి అతనిని సమాజము నుంచి వెలి వేసే వాడు. వారు అపవిత్రుడను అని పలకాలి. కుటుంబానికి, సమాజానికి దూరంగా నివసించాలి. ఒక వేళ అతను వ్యాధి నుండి విముక్తుడైనప్పటికీ, యాజకుడు దానిని నిర్ణయము నిమిత్తము పాప పరిహారార్థ బలి అర్పించి, వాని అపవిత్రతి పోగొట్టి, పవిత్రిత పొంద గోరు వాని నిమిత్తము ప్రాయ్యాక్త చేసిన తరువాత, వాడు దహనబలి పశువును వధించాలి యాజకుడు అతన పక్షముగా, దహన అతిద్రవ్యమును నైవేద్యమును బలిపీఠము మీద అర్పించాలి. అలా యాజకుడు ప్రాయచిత్తము చేయగావాడు పవిత్రుడగును, ఆ పిదప, అతను సమాజములో, కుటుంబములో కలువవచ్చును. మోషే ధర్మ రాష్ట్ర విధి ఇదే. లేవీకాం 6 గ్రంథం 14. 19, 20 వచనాలలో చూడవచ్చును. ఇదే విధిని అనుసరించమని ప్రభువు అతనితో చెప్పారు. మన జీవితాల్లో కూడా దేవుడు అద్భుతాలు, ఆశీర్వాద కార్యా లు చేసి నప్పుడు మనమునూ విధిగా మ్రొక్కుబడి కాను కలు తియక ఆలయంలో, ఆయన భక్తుల ఎదుట చెల్లించి, చెల్లిస్తూ ఆయన సాక్షార్థమై జీవించాలి. జీవము గల దేవుడు మననుంచి ఏమి కోరుకుంటున్నాడు? విరిగి నలిగిన మనస్సుతో కూడిన బెర్తి కానుకలు మాత్రమే ఆయన మననుంచి ఆశిస్తున్నాడు. హృదయశుద్ధితో, పవిత్రమైన పెదవులతో స్వర్ధపరచడినము కుష్టు రోగి వలె, దేవుని సాక్షార్థమై మనము జీవించాలి ఇది దేవుని ఆజ్ఞ పాటించి దీవెనలు పొందుదాము. మన జీవితాల్లో చేయక చేసిన తప్పులు లెక్కించ లేనివి. మనము ప్రతిరోజూ క్రొత్త అద్భుతాలకు ఎదురుచూస్తాము. కానీ మన పట్ల ఆయన ప్రతీ రోజూ సాక్ష్యమిచ్చే వారుగా మనముండాలి. ఎల్ల వేళలా మన హృదయములో ఆయన స్తుతి, శ్రీ ఆరాధన వుండాలి. ఎందుకంటే ఈ జీవము, జీవితము ఆయన అనుగ్రహించిన వరము అపవాదికి మనపై అధికారము ఏ ఒక్క బలహీనమైన క్షణానికి మన జీవితములో తావు ఇవ్వకూడదు మెలకువతో జాగరూకతతో, పట్టుదలతో ప్రార్థించే వారముగా నిరక్షణతో జీవన యాత్ర కొనసాగించి పరమలోక రాజ్య వారసులగు విశ్వాస వీరునిగా వున్న మరొక వ్యక్తి శతాధిపతిని మనము చూసున్నాము మత్తాయి 8: 5–13 వచనాల భాగము. ఆయన రోమా ప్రభుత్వము వలె ఒక సైన్యాధిపతి. 100 మంది సైనికులుంటారు. ఒక గప్ప అధికారిని అక్కడ మనము చూస్తూ సామ్రాజ్యము సంపదలు, జీవము, ఊపిరి

ఇవన్నీ మనకు అనుగ్రహించువాడు ఆయనే. ఆయన యందే మనము అతిశయించాలి. ఇదే సంఘతిని మనము లూకా 7: 1–10 వచనాలలో చూస్తాము ఈయన యూదుడే అని ప్రభువును గురించి విని విశ్వపించిన ధన్యుడు ఆ తగ్గింపు స్వభావాన్ని కల్గిన గొప్ప అధికారి. (4) దాసుని తిరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్న ఉత్తముడు. దయకల్లిన వాడు . ఆరోగ్యము ఏ అన్యజాతివాడైననూ, దేవుని వల్ల గొప్ప విశ్వాసిగా వుండి, తనను తగ్గించుకొని, ఆయనను హెచ్చిస్తున్న వివేకి. లూకా 7 అధ్యాయంలో ఆయన గొప్పతనము గూర్చి వివరముగా రాయబడినది– శతాధిపతి, తన దాసుడు పక్షవాతము కల్గిన రోగి గా వున్నాడు –అని, అతినివి స్వస్థ పరచమని ప్రభువును వేడు కొంటూన్నాడు. యూదుల పెద్దులు ద్వారా ప్రభువుకు ఈ అనుభవాత్మక పండినట్లుగా అక్కడ రాయబడినది ఆరోగ్యము సూచిస్తుంది. యూదా పెద్దలు శతాధిపతి తెలియ చేస్తున్నారు. ఏమంటున్నారు మొదటిది దీవెన ఈ మేలు పొందుటకు ఆయనే యోగ్యుడు " అన్నారు. ఎందుకంటే జనులును ప్రేమించి, మనకు సమాజమందిరము కట్టించాడు" అవి దైవరాధనకు ప్రోత్సహించి, దేవుని ప్రజలను ప్రేమించి, దేవునికి ఇష్టుడైన యోగ్యుడిగా వున్నాడు. దైవకార్య లకు అడ్డుగా చేసి, దైవ పరి చర్యకు విశేషముగా వాడబడుతూ, దేవ పరిచారకులను ఆతిధ్యమిచ్చి, సంరక్షించడం. దేవునికి అంగీకార యోగ్యము అని మనము గుర్తించాలి ఈ సంఘుల ద్వారా. అప్పిడే దేవ దృష్టికి యోగ్యులము. అప్పుడే దేవుని దృష్టికి యోగ్యులము ఆయన చేయబోవు మేలులకు అర్హులము అవుతాము. దేవుని మెప్పించే వారముగా జీవించి యోగ్యులు వుందాము. మన ప్రక్కవారిని, మనకన్న యోగ్యులుగా భావిద్దాము.

శీతాధిపతి విశ్వసము కలిగి వున్నాడు అంతేకాదు. విశ్వాస క్రియలు చేపట్టాడు. దేవున దృష్టికి యెక్కడైనా డు ప్రభువు పాద దూలిగా ఎంచుకుంటు న్నాడు. నీవు నా ఇంటిలోనికి రావ డానికి నేను ప్రాత్రుడను కాను. శ్రమ తీసికొనవద్దు. అయితే మాట మాత్రము సెలవిమ్ము అంటున్నాడు. అతని మాటలు విని ప్రభువు ఆచ్చర్య పడ్డారు, మన మాటలు భద్రతగా చూచు కొందాము తనకై తాను మెచ్చుకొనువాడు యోగ్యుడుకాడు ప్రభువు మెచ్చుకొను వాడు యోగ్యుడు. మన మాటలు, మన ప్రవర్తన సరిచూసుకుందాము ప్రభువు యోగ్యమైన మాటలు పలుకుదాము ప్రభువు ప్రపంచమంతటా ఉన్నాడు, ఇంత గొప్ప విశ్వాసము పరిమాణం 20 62, 2, 5, పరీక్షించు దేవుని కొరకు, ఆయన పరిచర్య కొరకు ఏం చేయగల్లు తున్నాం ? ఏమి చెయ్య గలమో ! ఏమి చేయగలుగుతున్నాము ఏమి చెయ్యగలమో! ఎలా చెయ్యాలో ఆలొచించికుందాము – క్రియలు లేని విశ్వాసము మతము గ్రంథములో వ్రాయబడినది. గొప్ప అధికారి అయినా, ప్రభువుకు విధేయుడిగా తన స్పష్టత కల్గించ గలిగాడు. మన భక్త విశ్యాసమునకు మనము మన పరిధిలో వున్న అనేక మం దికి ఆశీర్వాద కారకలుగా వుందాము. మనము ఇతరులకు సహాయము చేసే వారిగా వుండి మక విస్వాసాన్ని క్రీయా రూపములో మనము మహిమ పరచు వారిగా వుండాలి విశ్వాసమే స్పష్టతకు మూలము అని గ్రహించి., విశ్వాసము తో ప్రార్ధించి స్వర్ణ కార్యాలను సాధిద్దాం. దేవుడు లేక కృపావర ములను మకందరికీ అనుగ్రహించే యోగ్యులుగా జీవిద్దాము.

# ఇక సిద్ధపడుదామా !



శ్రీమతి బి. విమలారెడ్డి

పాఠకులందరికీ మరొక మారు ఝజూజూఎ చీవష^ యేసు క్రీస్తు నామమున అందరికీ శుభాభివందనములు ఈ నూతన సంవత్సరములో ఒక నెల దాటి పోయింది కాబట్టి మంచి నిర్ణయాలతో ముందుకు సాగుతూ ఉంటారని నమ్ముతూ దేవునికి వందనాలు చెబుతున్నాను. అయితే రెండవ రాకడ చాలా దగ్గరలో ఉందని సూచన ప్రాయంగా మనకు దేవుడు చూపిస్తున్నపుడు, మనము సిద్ధంగా ఉండాలని యేసయ్య సిలువ మరణానికి వెళ్లక ముందు వలీవల కొండమీద కూర్చుని తన శిష్యులకు చెప్పిన మాటలు ధ్యానించు కొందాము.

మత్తయి 24:44 లో "మనము అనుకొనని గదియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మనము సిద్ధముగా ఉండుడి" అని చెప్పిన మాటలు మనము జ్ఞాపకము చేసుకొని ఆ సందర్భముగా ఒలీవల కొండపై చేసిన బోధను క్లుప్తంగా పరిశీలిద్దాము. మత్తయి 24, 25 లోని కొన్ని విషయాలు ధ్యానించు కొందాము. 24వ అధ్యాయములోని మొదటి భాగంలో యేసు క్రీస్తు రెండవ రాకడ గురించి సూచనలు చెప్పాడు (4-26: 32-35). ఆ నడుమ ఉన్న భాగంలో యేసుక్రీస్తు వచ్చినపుడు ఏమవుతుందో చెప్పాడు. ఆ తర్వాత 24:36-25:46 వరకు ఉన్న భాగంలో సిద్ధపడమని ప్రభువు చేసిన హెచ్చరికలు ఉన్నాయి. అయితే ఆ దినము ఎప్పుడు వస్తుందో తెలియదు కాబట్టి కొన్ని ఉపమానాల ద్వారా సిద్ధపడమని చెప్పాడు, శిష్యులతో అంటే మనతో చెప్పినట్లే కాబట్టి మనమంతా ఈ అంశాన్ని జాగ్రత్తగా ధానించి హృదయాలలో స్థిరపరచుకోవాలి.

యేసుప్రభువు ఒలీవల కొండమీద కూర్చున్నపుడు శిష్యులాయన దగ్గరకు వచ్చి నీ రాకడను గురించి చెప్పమని అడిగినప్పుడు కొన్ని సూచనలు చెప్పారు. దయచేసి చదివేవారందరూ మత్తయి 24,25 అధ్యాయాలు చదవండి. నేను కొన్ని పాముఖ్యమైన అంశాలు మాత్రము క్లుప్తంగా చెప్తున్నాను. యేసుప్రభువు మొదటిగా చెప్పిన మాట, "అనేకులు నా పేరిట వచ్చి నేనే క్రీస్తునని చెప్పి" మోసం చేస్తారు కాబట్టి జాగ్రత్తగా ఉండమని చెప్పి రాకడకు ముందు యుద్ధాలు, కరువులు, భూకంపాలు వస్తాయని చెప్పాడు. అయితే ఆయన ఇచ్చిన స్పష్టమైన సూచన 24:14 లో కనపడుతుంది : "ఈ రాజ్యాసువార్త, సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. అటు తరువాత అంతము వచ్చును." అందుకే ఆయన రాకడ కొరకు ఎదురు చూసే వారంతా సువార్త ప్రకటించుటలో ఆత్రుత చూపుతూ కష్టపడితే త్వరగా ప్రకటింపబడుతుంది. ఈనాడు మీడియో ద్వారా త్వరితంగా ప్రతి ప్రపంచములోని నలుమూలలకు వెళుతున్నది కాబట్టి వెళ్లలేని వారి యొద్దకు మిషనరీలను మనము కూడా పంపవచ్చు.

సువార్త పేదరికము అంతము చేయాలన్నది మనము గమ్యంగా పెట్టుకోవాలి,

యేసుప్రభువు తన శిష్యులతో అబద్ధపు క్రీస్తులను, అబద్ధపు ప్రవక్తలను గురించి చాలా విస్తారంగా చెప్తూ 24:24 లో అందరూ గమనించాల్సిన ఒక ముఖ్యమైన హెచ్చరిక ఇచ్చాడు : "అబద్ధపు క్రీస్తులును,

అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైతే –ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను, మహత్కార్యములను కనపరచెదరు. ఇంకా కొన్ని సూచనలు చెప్పిన తరువాత ఇంకొక ప్రాముఖ్యమైన విషయము చెప్పాడు. 24:35,36 లో, “ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు. అయితే ఆ దినమును గూర్చియు, ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు” అని ఖచ్చితంగా చెప్పాడు, కాబట్టి మనము అత్యుత్సాహముతో అబద్ధ బోధకుల ప్రవచనాలు విని మోసపోకూడదు.. చరిత్రలో కొందరు ఈ విధంగా తేదీలు నిర్ణయించి, దర్శనాల ద్వారా దేవుడు తమకు తెలిపాడనే అబద్ధాలు చెప్పి చాలా జీవితాలు పాడు చేశారు. మనకు లేఖనాలిచ్చిన దేవాది దేవుడు మనకు అవసరమైన ప్రవచనాలన్నింటినీ బైబిలులోనే పొందుపరచినాడు. ప్రకటన గ్రంథములో రెండవ రాకడ, సృష్టి యావత్తు లయమై పోవుట, నూతన ఆకాశము, నూతన భూమి సృష్టించబడేవరకు అన్నింటినీ దర్శన రూపకంగా యోహానుకు చూపి గ్రంథస్తము చేయమన్నాడు కదా. ఇంకా ఏమి మిగిలి ఉంది తెలిసికొనుటకు? దయచేసి ప్రవచనాలు చెప్పే దొంగ భక్తుల మాటలు నమ్మవద్దు. బెరయ సంఘస్తుల వలె లేఖనాలు పరిశీలించి నిజమేదో, అబద్ధమేదో తెలుసుకొండి. ఈ నూతన వత్సరంలో బైబిలు పఠనానికి ప్రాముఖ్యత నిస్తే మీకే తెలుస్తుంది.

24:44–25:30 లో ప్రభువు మూడు ఉపమానముల ద్వారా సిద్ధపడుటను గురించి చెప్పి హెచ్చరించాడు. అనుకొనని సమయంలో మనుష్యకుమారుడు వస్తాడు కాబట్టి సిద్ధంగా ఉండండి అని చెప్పి సిద్ధంగా ఉండకపోతే రాబోయే ఉపద్రవము గురించి హెచ్చరించాడు. 24:45–51 లో ఒక యజమానుడు తన సేవకులలో నమ్మకస్థుడైన ఒక సేవకునికి మిగిలిన వారిని చూచుకొనుటకు నియమించి, తిరిగి వచ్చాక అతను నమ్మకంగా ఉండుట చూసి తన యావదాస్తి పైన అధికారిగా ఉంచాడు కాని అదే బాధ్యతనిచ్చిన ఇంకొక సేవకుడు బాధ్యత మరచి, యజమానుడు రావడము ఆలస్యమైనందువలన తినుచు, త్రాగుచు తోడి దాసులను కొట్టుట మొదలు పెట్టాడు. అనుకోని గడియలో యజమానుడు వచ్చి అతను చేస్తున్న అక్రమాలను గమనించి, వానిని నరకంలో పడవేశాడు. ఇక్కడ యజమాని యేసయ్య, విశ్వాసులందరూ సేవకులే, తనకు అప్పగింపబడిన పనిని విశ్వాసంతో, నమ్మకత్వంతో యధార్థతతో చేసిన వారికి బహుమతులు ఇస్తాడు, కాని చెడ్డ దాసునిలా ఉన్నవారికి తప్పక శిక్ష వస్తుందని చెప్పాడు : “వేషధారులతో కూడా వానికి పాలు నియమించును” (నిత్యనరకంలో). “అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు నుండును” (24:50, 51) అన్నాడు.

ఇక రెండవ ఉపమానము 25:1–13 వరకు గ్రంథస్తము చేయబడి ఉంది. ఇక్కడ విశ్వాసులను, పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకై దివిటీలు పట్టుకొని బయలు “దేరిన 10 మంది కన్యకలతోను, వరుని యేసు ప్రభువుతోను పోల్చి చెప్తున్నాడను సంగతి మనసులో ఉంచుకొని ఆ భాగమంతా చదవండి. ఇక్కడ వివరించబడిన వివాహ నేపథ్యము చూద్దాము . అనాటి యూదులు వివాహాన్ని మూడు భాగాలుగా చేసేవారు. మొదటిది ప్రధానము, రెండవది పెళ్లి విందుకు వరుడు రావడము, మూడవది పెళ్లికుమార్తెను తనతో పాటు తీసికొని పోవుట, ప్రధానము చేసుకోవడమంటే పెళ్లి వాగ్దానము చేసికొనుటతో సమానము కాని పెండ్లి వరకు దాదాపు సంవత్సరకాలము ఉంటుంది. ఆ సమయంలో వరుడు తన భార్యకు కావలసినవన్నీ సమకూర్చి ఆ తర్వాత వచ్చి పెళ్లి చేసు కుంటాడు, ఇక్కడ వరుడు పెండ్లి కుమార్తె ఇంటికి వచ్చే సందర్భము, ఆ తోవ అంతటా దీపాలతో వెలిగించబడి ఉంది. అతనిని ఆహ్వానించుటకు 10 మంది కన్యకలు దివిటీలతో ఎదురు

చూస్తున్నారు. అయితే వరుడు రావడము అలస్యమై- నందున వారందరూ నిద్రించారు కాని వరుడు వస్తున్నాడను కేక వినగానే అందరూ లేచి తమ దివిటీలలో వత్తులు సరిచేసికొని సిద్ధపడుచుండగా అందులో 5 గురు బుద్ధిలేనివారు తమ యొద్ద నూనె లేదని గుర్తించారు. మిగిలిన 5 గురిని నూనె కొరకు అడిగారు. అయితే వారు తమ యొద్ద నున్న నూనె ఇద్దరికీ సరిపోదు కాబట్టి వారు "వెళ్లి కొనుక్కొని రమ్మని చెప్పారు. ఈ బుద్ధిలేనివారు వెళ్లి కొనుక్కొని వచ్చేసరికి పెండ్లి కుమారుడు, బుద్ధిగల కన్యకలు లోపలికి వెళ్లి తలుపులు వేసేశారు. వెలుపల ఉన్నవారు.. తిరిగి వచ్చి తలుపు తీయమని అడిగినపుడు వీరెవరో తనకు తెలియదని వరుడు. చెప్పాడు. ఇక వారు వెలుపల ఉండిపోయారు, వారి ముగింపు కూడా చెడ్డ దాసునిలా అయిపోయింది. ఈ కన్యకల నుండి నేర్చుకోవలసిన పాఠాలు చాలా ఉన్నాయి. వీరు అందరూ ఆహ్వానించబడినవారే అంటే అందరూ విశ్వాసులే. అందరూ సిద్ధంగానే ఉన్నామను కొన్నారు కాని అందులో సగము మందే సిద్ధపాటు కలిగి ఉన్నారు. బుద్ధిలేని వారు సరిపడా నూనె తెచ్చుకోలేదు అంటే అర్థము వారిలోని విశ్వాసము పెరగలేదు, ఇంకా శరీర సంబంధులుగానే ఉన్నారు. నూనె అరువు తీసుకోవచ్చును అనుకున్నారు కాని ఎవరిది వారికీ సరిపోతుందని గుర్తించలేదు, ఉదాహరణకు మనలో చాలామంది మేము పుట్టుకతోనే క్రైస్తవులుగా ఉన్నాము, మీ తల్లిదండ్రులు పరిచర్యలోనే ఉన్నారు, మనమెందుకు విడువబడుతాములే అనుకుంటున్నారు. యేసయ్య కొండ మీద ప్రసంగంలో చెప్పిన మాట గుర్తు చేసుకోవాలి. మత్తయి 7:21లో, ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును "అన్నాడు. ఈ పదిమంది కన్యకలలో తేడా కేవలము వరుడు వచ్చినప్పుడు మాత్రమే కనపడింది, ఇక రెండవ ఉపమానము 25:1-13 వరకు గ్రంథస్తము చేయబడి ఉంది.

ఇక్కడ విశ్వాసులను, పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకై దివిటీలు పట్టుకొని బయలుదేరిన 10 మంది కన్యకలతోను, వరుని యేసు ప్రభువుతోను పోల్చి చెప్తున్నాడను సంగతి మనసులో ఉంచుకొని ఆ భాగమంతా చదవండి. ఇక్కడ వివరించబడిన వివాహ నేపథ్యము చూద్దాము . అనాటి యూదులు వివాహాన్ని మూడు భాగాలుగా చేసేవారు. మొదటిది ప్రధానము, రెండవది పెళ్లి విందుకు వరుడు రావడము, మూడవది పెళ్లికుమార్తెను తనతో పాటు తీసికొని పోవుట, ప్రధానము చేసుకోవడమంటే పెళ్లి వాగ్యానము చేసికొనుటతో సమానము కాని పెండ్లి వరకు దాదాపు సంవత్సరకాలము ఉంటుంది. ఆ సమయంలో వరుడు తన భార్యకు కావలసినవన్నీ సమకూర్చి ఆ తర్వాత వచ్చి పెళ్లి చేసు కుంటాడు, ఇక్కడ వరుడు పెండ్లి కుమార్తె ఇంటికి వచ్చే సందర్భము, ఆ త్రోవ అంతటా దీపాలతో వెలిగించబడి ఉంది. అతనిని ఆహ్వానించుటకు 10 మంది కన్యకలు దివిటీలతో ఎదురు చూస్తున్నారు. అయితే వరుడు రావడము అలస్యమై- నందున వారందరూ నిద్రించారు కాని వరుడు వస్తున్నాడను కేక వినగానే అందరూ లేచి తమ దివిటీలలో వత్తులు సరిచేసికొని సిద్ధపడుచుండగా అందులో 5 గురు బుద్ధిలేనివారు తమ యొద్ద నూనె లేదని గుర్తించారు. మిగిలిన 5 గురిని నూనె కొరకు అరిగారు. అయితే వారు తమ యొద్ద నున్న నూనె ఇద్దరికీ సరిపోదు కాబట్టి వారు "వెళ్లి కొనుక్కొని రమ్మని చెప్పారు. ఈ బుద్ధిలేనివారు వెళ్లి కొనుక్కొని వచ్చేసరికి పెండ్లి కుమారుడు, బుద్ధిగల కన్యకలు లోపలికి వెళ్లి తలుపులు వేసేశారు. వెలుపల ఉన్నవారు.. తిరిగి వచ్చి తలుపు తీయమని అదిగినపుడు వీరెవరో తనకు తెలియదని వరుడు. చెప్పాడు. ఇక వారు వెలుపల ఉండిపోయారు, వారి ముగింపు కూడా చెడ్డ దాసునిలా అయిపోయింది. ఈ కన్యకల నుండి నేర్చుకోవలసిన పాఠాలు చాలా ఉన్నాయి. వీరు అందరూ ఆహ్వానించబడినవారే అంటే అందరూ విశ్వాసులే. అందరూ సిద్ధంగానే ఉన్నామను కొన్నారు కాని అందులో

సగం మందే సిద్ధపాటు కలిగి ఉన్నారు. బుద్ధిలేని వారు సరిపడా నూనె తెచ్చుకోలేదు అంటే అర్థము వారిలోని విశ్వాసము పెరగలేదు, ఇంకా శరీర సంబంధులుగానే ఉన్నారు. నూనె అరువు తీసుకోవచ్చను కున్నారు కాని ఎవరిది వారికే సరిపోతుందని గుర్తించలేదు, ఉదాహరణకు మనలో చాలామంది మేము పుట్టుకతోనే క్రైస్తవులుగా ఉన్నాము, మీా తల్లిదండ్రులు పరిచర్యలోనే ఉన్నారు, మనమెందుకు విడువబడుతాములే అనుకుంటున్నారు. యేసయ్య కొంత మంది ప్రసంగంలో చెప్పిన మాట గుర్తు చేసుకోవాలి. మత్తయి 7:21లో, ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును "అన్నాడు. ఈ పదిమంది కన్యాకలలో తేడా కేవలము వరుడు వచ్చినప్పుడు మాత్రమే కనపడింది.

అందుకే మనలను మనము మోసగించుకోకుండా మనలను మనము పరీక్షించుకోవాలి. మత్తయి 25:14-30 వరకు ఉన్న మరొక ఉపమానము స్వార్థము కూడా ప్రభువు హెచ్చరించాడు. ఇందులో మనకు దేవుడిచ్చిన తలాంతులను, వనరులను వాడుట ఎంత ముఖ్యమో చెప్తున్నాడు. మన జీవితాలలో గృహనిర్వాహ కత్వము అనే అంశము సరిగ్గా అర్థము చేసికోవాలి. ఈ లోకంలో ఏదీ మన స్వంతము కాదు . మనము ఈ తాత్కాలిక జీవితంలో సుఖమయమైన జీవితాలు గడుపుటకై కావలసిన వనరులన్నీ దేవుడు మనకిస్తున్నాడు. అయితే ఆ తలాంతులను, వనరులను సరైన విధంగా వాడక పోతే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో ఈ ఉపమానము తెలుపుతుంది. ఒక మనుష్యుడు (ప్రభువుతో పోలవచ్చు) దేశాంతరము (ఆరోహణము) నకు ప్రయాణమై తన దాసులను పిలిచి వారి సామర్థ్యము చొప్పున వారికి తన ఆస్తిని అప్పగించి వెళ్లిపోయాడు. తాను తిరిగి వచ్చాక వారిని పిలిపించి ఏమి చేశారో కనుక్కొన్నాడు. అయిదు తలాంతులు ఇవ్వబడినవాడు మరి అయిదు తలాంతులు సంపాదించాడు రెండు తలాంతులు ఇచ్చినవాడు మరొక రెండు సంపాదించాడు. అయితే ఒకటి ఇచ్చినవాడు తలాంతును దాచిపెట్టి దానిని మాత్రమే తిరిగి ఇచ్చి తాను దానిని వాడకుండా దాచిపెట్టడానికి కారణము యజమానే అని ఆయనపై నిందలు మోపాడు. మొదటి ఇద్దరికీ బహుమతులు, మూడవ వానిని నరకంలో పడవేస్తాడు. ఇక్కడ మనము ప్రభువు చెప్పిన మాట జ్ఞాపకము చేసుకోవాలి. ప్రకటన 22:12 లో, "ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతి వాని కిచ్చుటకు నేను సిద్ధ పరచిన జీతము నా యొద్ద ఉన్నది' అన్నాడు. ఆప్రకారమే ఆయనిచ్చిన వనరులను ఆయన రాజ్య స్థాపనలో వాడు కొన్నవారు జీతము పొందుకంటారు. మన సంపద, సామర్థ్యము,

సమయము దేవుని కొరకు వాడుకోవాలి. ఇది కూడా సిద్ధపాటులో భాగమే. ఇవన్నీ చెప్పాక ప్రభువు రెండవ రాకడలో తాను వచ్చినపుడు జరగబోయే తీర్పు గురించి కూడా చెప్పి చివరకు మంచి పనులు చేసిన వారు నిత్యాజీవానికి, "దేవునికి వ్యతిరేకంగా జీవించినవారు "నిత్యశిక్షకును పోవుదురు" (మత్త 25:46) అని చెప్పి ముగించాడు.

ఇంత స్పష్టంగా యేసు క్రీస్తు చేసిన ఒలీవ కొండ బోధను (Olivet Discourse) నిర్లక్ష్యము చేయక, ఈ నూతన సంవత్సరములో సిద్ధపడుట యొక్క ప్రాముఖ్యత గమనించాలని యేసు క్రీస్తు నామమున వేడుకుంటూ ముగిస్తున్నాను.

# సహోదరుడు భక్తసింగ్ గారి జీవితము, ప్రార్థనలు, పొందిన జవాబులు



-సహో. కె.పి. సుగుణాకర్
అనంతపురం

**ప్రభువా, వానను ఆపండి :-** సహో. జి. సామ్యేలుగారు ఢిల్లీలో అకస్మాత్తుగా చనిపోయారు, సహోదరుడు ఉద్యోగము చేస్తూనే, దేవుని సేవ కూడ చేస్తూ, ఆత్మల కొరకు శ్రమపడుతూ, ఢిల్లీలో సంఘాన్ని నడిపిస్తున్నారు. సహోదరునికి తన డిపార్టుమెంటులోనూ, బయటా, ఎంతో గొప్ప సాక్ష్యముంది. దానిని బట్టి ఎంతోమంది హిందువులు, ముస్లింలు భూస్థాపన కార్యక్రమమునకు వచ్చారు. అనేక సంఘాలనుండి క్రైస్తవులు, విశ్వాసులు, హాజరయినారు. కుండపోతగా వర్షము కురుస్తూవుంది. కార్యక్రమమును సజావుగా నడిపించుటకు వర్షము పెద్ద ప్రతిబంధకంగా వుంది. వచ్చినవారు చివరివరకు వుండి దేవునివాక్యము వినకుండ వెళ్ళిపోతారేమోనని పెద్దలకు తోచింది.

భారత దేశములో వివాహానికి, మరణానికి మట్టుకే ఇతర కులాలకు చెందినవారు పెద్దసంఖ్యలో వస్తారు. అందుకని భక్తసింగ్ గారు ఎప్పుడూ ఈ రెండు సందర్భములలో రక్షణ వాక్యము అందిస్తారు. ప్రభువైన యేసు క్రీస్తును తమసొంత రక్షకునిగా అంగీకరించమని చెప్తారు. తమ పాపముల కొరకు పశ్చాత్తాపము నొంది ప్రభువిచ్చే పాపక్షమాపణ, శాంతి సమాధానములు పొందమని చెప్తారు. హృదయము కఠినము చేసికోవద్దని, ప్రభువు కొరకు తక్షణమే తీర్మానము చేసికోమని చెప్తారు. సిక్కు మతము నుండి యేసు క్రీస్తును ఎలా ఎరిగారో క్లుప్తంగా వివరిస్తారు. వాన ఆగేటట్టులేదు. భయంకరంగా కురుస్తూవుంది. అందుకని భక్తసింగ్ గారు మోకరించి చిన్న ప్రార్థన చేసారు. "ప్రభువా, దయచేసి ఈ వానను ఆపండి". 'వారందరూ సమాధులతోట సమీపించేసరికి వాన అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆకాశము నిర్మలమైపోయింది. ఒక్కసారిగా వాతావరణములో గొప్పమార్పు వచ్చింది. వచ్చిన వారందరూ ఏ ఆటంకము లేక చివరి వరకూ 'వుండి దేవుని వాక్యము పూర్తిగా విన్నారు. ఆ దినము ప్రభువు చాల గొప్పగా సహాయము చేసారని, అంతగొప్పగా భూస్థాపన కార్యక్రమములో సహాయపడిన దినము మరొకటి తన జ్ఞాపకములో లేదని సహో భక్తసింగ్ గారు చెప్పారు. వచ్చిన వారితో దేవుడు చేసిన కార్యము నిత్యత్వంలోనే తెలుస్తుందని చెప్పారు. "వర్షింపకుండనట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా.... భూమి మీద వర్షింపలేదు." (యాకోబు 5:17)

**అతనికి డబ్బుకావాలట ఏం చేయమంటారు? :-** 1936లో సహో. భక్తసింగ్ గారు కరాచీలో సేవ చేస్తున్నపుడు ఒక వ్యక్తి ఎంతో కలవరముతో భక్తసింగారి దగ్గరకు వచ్చాడు. ఇంటి అద్దె చెల్లించేదానికి తన దగ్గర డబ్బులేదని, ఏమైనా సహాయము చేయమని అడిగాడు. అతనిని కూర్చోమని చెప్పి, గదిలోపలికి వెళ్ళి భక్తసింగ్ గారు ప్రార్థన చేసారు. "ప్రభువా, ఈ వ్యక్తికి అద్దె చెల్లించుటకు డబ్బు కావాలట. ఏం చేయమంటారు?" "నీ సూట్ కేసులో పన్నెండు రూపాయలున్నాయి. అవి అతని కిచ్చేసెయ్" అని ప్రభువు చెప్పారు. "ప్రభువా, ఆ డబ్బు నేనెట్లా ఇవ్వను? ఆజ్మీరులో కన్వెన్షన్ కు పిలిచారు కదా. రైల్వేచార్జికని ఎత్తి పెట్టుకున్నాను." భక్తసింగ్ గారు చెప్పారు. "అది నా డబ్బే కదా. అతని కిచ్చేసెయ్" అని ప్రభువు అన్నారు. ఇక మారుమాట్లాడకుండ ఆ పన్నెండు రూపాయలు అతిని కిచ్చేసాడు. అద్దె కొరకు అతనికి కావలసినది సరిగ్గా

పన్నెండు రూపాయలేనట. అతడు తన అక్కర తీరిందని సంతోషముతో వెళ్ళిపోయాడు.

రెండు దినాలు గడచిపోయాయి. ఆ దినము ఆజ్మీరు తప్పక బయలుదేరాలి. చేతిలో చిల్లగవ్వలేదు. ఆ ఊర్లోనే ఉన్న తన అక్కయ్య ఇంటికి వెళ్ళి చాల విచారముతో ఉన్నట్టు కన్పడితే! ఆమె కారణమడుగుతుంది. తన పరిస్థితి చెప్తాడు. ఆమె డబ్బు ఇస్తుంది. ఆ డబ్బుతో టిక్కెట్టుకొని ఆజ్మీరు వెళ్ళిపోవచ్చు అని తలంచాడు. ప్రభువు యీ విధంగా చేయుటకు అనుమతి ఇవ్వలేదు. పోనీ తను ఆజ్మీరు రావడము లేదని టెలిగ్రాం ఇస్తే? దీనికి కూడ ప్రభువు అనుమతి ఇవ్వలేదు నీవు వాళ్ళకు వస్తానని చెప్పావు కనుక తప్పక పోవలసినదే" అని చెప్పాడు.

ఇక ప్రభువు మాటకు లోబడి, భక్తసింగ్ గారు పెట్టె సర్దుకొని విశ్వాసముతో రైల్వేస్టేషన్కు వెళ్ళాడు. టికెట్లు తీసికొనేవారి లైనులో నిల్చున్నాడు. తన ముందున్నవారు ఒక్కరొక్కరే టిక్కెట్టు కొనుక్కొని వెళ్తున్నారు. తన వరకు వచ్చేసరికి, ఏలియాకు కెరీతు వాగు దగ్గరకు కాకోలముతో రొట్టె, మాంసము పంపిన దేవుడు తనకు ఏ కాకితో డబ్బుపంపుతాడని అలాగే క్యూలో నిల్చున్నాడు. నైనా మౌనంగా ప్రార్థించుకుంటున్నారు.

నైనా.

ఇంతలోపల ఒక అపరిచితవ్యక్తి భక్తసింగారి దగ్గరకు నేరుగా వచ్చాడు. "మీ పేరు భక్తసింగా?" అని అడిగాడు. అవునని చెప్పాడు. చేతికి ఒక కవరు అందించి వెళ్ళిపోయాడు. కవరు తెరచి చూస్తే అందులో సరిగ్గా పన్నెండు రూపాయలున్నాయి. టిక్కెట్టుకు కాలసినది సరిగ్గా పన్నెండురూపాయలే. ప్రభువును స్తుతిస్తూ టిక్కెట్టు కొనుక్కొని రైలెక్కాడు. ఆజ్మీరు చేరుకొని దేవుని పరిచర్యలో పాల్గొన్నాడు.

అందుకు యేసు "నమ్ముట నీవలననైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమే" అని అతనితో చెప్పెను. (మార్కు 9:23)

భక్తసింగ్ గారి జీవితములో ఇటువంటి సంఘటనలు అనేకములు, జీవితములో ప్రత్యక్షముగా ప్రభువు హస్తముతో నడిపించబడిన వ్యక్తి సహా. భక్తసింగ్ గారు, అదృశ్యుడైన దేవుని చూచే కన్నులు గలవారు. ఆయన మెల్లనైన స్వరమును వినే చెవులు కలిగినవారు. ఆయన అడుగుజాడలు గుర్తించే గ్రహింపు కలిగినవారు. స్థిర బుద్ధితో, స్థిర విశ్వాసముతో ప్రభువును హత్తుకున్నారు. ప్రభువా, పాత దుప్పట్లు కావాలి :– 1934లో సహెూ, భక్తసింగ్ గారి స్నేహితుడొకడు క్వెట్టాపట్టణములో మిలిటరీలో ఆఫీసర్గా పనిచేసేవాడు. అతను సహెూ. భక్తసింగ్ గారిని క్వేట్టాలో సువార్త కూడికలు జరిపించమని ఆహ్వానించాడు. భక్తసింగ్ గారు ప్రార్థించి తాను వెళ్ళుట దైవ చిత్తమని తెలుసుకొనిన తర్వాత క్వెట్టా వెళ్లారు. జ.వీ.ూ చర్చిలో 19దినాలు కూడికలు జరిపించాడు. అనేక మంది ప్రభువును రక్షకునిగా అంగీకరించారు.

1935లో మరలా అస్నేహితుడు సహెూ. భక్తసింగ్ గారిని తిరిగి క్వెట్టాకు రమ్మని ఆహ్వానించాడు. భక్తసింగ్ గారికి క్వెట్టాకు వెళ్ళుటకు మనస్సులేదు. ఇదివరకే ఆ నగరము దర్శించి ఉన్నందున ఈ సారి ఏదైనా క్రొత్త ప్రదేశము వెళ్ళాలని సంకల్పించారు. అనేక ప్రదేశములనుండి అనేక సంఘములనుండి వచ్చిన ఆహ్వానములు పెండింగ్లో ఉన్నాయి. ఆ విషయమై ప్రభువు దగ్గర ప్రార్థన చేస్తూ వుంటే క్వెట్టా పట్టణమునకే వెళ్ళమని ప్రభువు చెప్తున్నట్లు గ్రహించాడు. ఎన్నిసార్లు ప్రార్థించినా క్వెట్టా తప్ప మరొక ప్రదేశము ప్రభువు బయలు పరచలేదు.

అందుకని 1935 మే నెలలో ప్రభువు సహెూ. భక్తసింగ్గారు క్వెట్టా వెళ్ళారు. ఈసారి పట్టణమునకు దూరముగా ఉన్న మిలిటరీ చర్చిలో కూడికలు ఏర్పాటు చేసారు. ప్రతిరాత్రి కూడికలకు అనేక మంది హాజరయ్యారు. వారి నులివెచ్చని స్థితిని చూచి భక్తసింగ్ గారు ఎంతో దుఃఖించారు.

ఆత్మీయ విషయముల పైన ఎలాంటి శ్రద్ధ వారిలో కనబడలేదు. దేవుని వాక్యమంటే చాల నిర్లక్ష్యముగా ఉన్నారు. సొదొమ గొమొఱ్ఱా ప్రజలవలె దుష్టత్వములో, పాపములో మునిగిపోయి ఉన్నారు. తన స్నేహితుడు తనను రెండవసారి ఎందుకు ఆహ్వానించాడో ఇప్పుడాయన కర్థమయింది

మే31 చివరి కూడిక. ఆ రాత్రి సహో. భక్తసింగ్ గారు ప్రభువు యొక్క ఉగ్రతను గూర్చి. రాబోయే తీర్పు గురించి ప్రసంగించారు. సమయమండగనే పాప జీవితము వదిలిపెట్టి, మారు మనస్సు పొందమని చెప్పారు. దేవుడిచ్చే రక్షణను నిరాకరించవద్దని నరకశిక్షనుండి తప్పింప బడుటకు యేసు తప్ప మరొక మార్గము లేదని చెప్పాడు. ఆ రాత్రి 58 మంది ప్రభువును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. చాలామంది తీర్మానము చేసికోకుండ, హృదయము కఠినము చేసికొని వెళ్ళిపోయారు. అట్టివారి కొరకు తన సన్నిధిలో మొరపెట్టమని ప్రభువు చెప్పారు. వెంటనే భక్తసింగ్ గారు మోకరించి ప్రభువు తన ప్రార్ధన విన్నాడనే నిశ్చయత కలిగే వరకు మోకాళ్ళ మీదనే ఉన్నారు.

ఆ రాత్రి తెల్లవారుజామున 3గంటలకు క్వెట్టా పట్టణములో పెద్ద భూకంపము సంభవించింది. 18 సెకండ్ల వ్యవధిలో దాదాపు 58,000 మంది చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. పట్టణములో మట్టి, రాయి, ఇటుకలతో కట్టిన ఇండ్లన్నీ కూలి పోయాయి. ఎక్కడ చూసినా రాళ్ళ కుప్పలు. వాటి క్రింద కుప్పలు, కుప్పలుగా శవాలున్నాయి. పట్టణపు వీధులలో కాళ్ళు చేతులు తెగిపోయినవాళ్ళు, ఎముకలు విరిగిన వాళ్ళు, వెన్నెముక విరిగినవాళ్ళు, తలలు పగిలిన వాళ్ళు నిస్సహాయులుగా పడిఉన్నారు. పట్టణమంతా భయంకరంగా ఉంది. సర్వమూ నాశనమయింది. బ్రతికున్నవారికి తినడానికి తిండిలేదు. ఒంటి మీద సరియైన బట్టలేదు. క్రైస్తవేతరులు 95% చనిపోయారు. క్రైస్తవులు 8 మంది మాత్రమే చనిపోయారు. భక్తసింగ్ గారి కూడికలకు వచ్చిన వారిలో ఎవ్వరికి గాని ఒక్క ఎముక కూడ విరగలేదు. ఎవ్వరూ చనిపోలేదు. తన బిడ్డల చుట్టూ ప్రభువు ఎత్తయిన ప్రాకారముగా ఉండి వారిని కాపాడారు.

సహో. భక్తసింగ్ గారు ఆయన స్నేహితులు. పట్టణములో పలుప్రాంతాలు సందర్శిస్తూ, చేతనైనంత వరకు సహాయంచేస్తూ, సువార్త కరపత్రములు పంచి పెడుతూ, దాదాపు 2 వారములు వారి మధ్య గడిపారు. నిరుపేదలైన వారిని చూచి భక్తసింగ్గారు చాలా దుఃఖించారు. వారు కటిక నేలమీద పడుకోవడము, పరుచుకోవాడానికి గాని, కప్పుకోవడానికి గాని, ఏమీలేక వాళ్ళు పడే బాధలు చూచి చలించిపోయారు. ఆ రాత్రి భక్తసింగ్ గారు చాల భారముతో ప్రార్థించారు. "ప్రభువా, వృద్ధులను, చిన్నపిల్లలను కప్పేదానికి పాతవి ఒక నాలుగయిదు దుప్పట్లు మాకు ఇవ్వండి!!

ఉదయాన్నే సహో. భక్తసింగ్ గారికి బజారులో మిలటరి చర్చిలో పాస్టరుగా పనిచేయుచున్న Mr. Evans గారు కన్పడ్డారు. "మీకేమైనా దుప్పట్లు అవసరమా? నాకు ఎవరో క్రొత్తవి ఉలెన్ బ్లాంకెట్స్ పంపారు మీ కిష్టమైనన్ని తీసుకోండి ఇస్తాను" అని భక్తసింగ్ గారితో చెప్పారు. భక్తసింగ్ గారు వెళ్లి క్రొత్తవి 72 ఉలెన్ బ్లాంకెట్స్ తెచ్చి పేదవారికి పంచి పెట్టారు. భక్తసింగ్ గారు పాతవి అడిగితే ప్రభువు క్రొత్తవి ఇచ్చారు. నాలుగయిదు అడిగితే 72 ఇచ్చారు. కాటన్వి అడిగితే ఉలెన్వి ఇచ్చారు. ఈ విధంగా దేవుడు దైవజనుని ప్రార్థనకు వెంటనే జవాబిచ్చారు.

"అడుగుడి. మీ కియ్యబడును" (మత్తయి 7:7) "మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను, అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్." (ఎఫెసీ 3:20,21)